నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

మణుగూరు టౌన్, దుమ్ముగూడెం, అశ్వారావుపేట రూరల్‌లో

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




శనివారం 25, జనవరి 2025 | 8 పేజీలు


# ఇందిరమ్మ ఇళ్ల కోసం కోటేశ్వరులు నిరుపేదలు

## జాబితా విడుదలలో అవకతవకాలా..? సంక్షేమ పథకాల కేటాయింపులు పైరవీలా!!



వివరాలు 2లో..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పకడ్బందీ ప్రణాళికతో సర్వే చేపిస్తే కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల పథకాల అమల్లో నీరుగారి పోతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జనవరి 26ని పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టే భాగంలో కుటుంబ సర్వే నిర్వహించి ప్రజల నుండి వివరాలను అధికారులు సేకరించారు. అధికారులు సర్వే చేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికకు జాబితా సిద్ధం చేసి జనవరి 21, 22, 23 తేదీలలో మండలంలోని పంచాయతీ కార్యాలయాలలో గ్రామసభలు నిర్వహించారు. ఆ జాబితాలలో అవకతవకలు జరిగాయని గ్రామస్తులు ఆందోళన చేసిన విషయం విధితమే,




## రుణమాఫీ నూరు శాతం అమలు చేయాలి



- రైతు ఉద్యమాలకు సంసిద్ధం కావాలి
- ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు
- జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** రైతాంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఉద్యమాలకు రైతులు సంసిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఏఐకేఎస్ జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.

2లో

## ఘనంగా వద్దిరాజు రవిచంద్రకి పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) - రాజ్యసభ సభ్యుడు పద్దిరాజు రవి చంద్ర పుట్టినరోజు సందర్భంగా ఖమ్మంలోని వారి నివాసమునకు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో వార్డు కౌన్సిలర్ వేముల ప్రసాద్ బాబు,బండారి రుక్మంగాధర్ రావు,బిఆర్ఎస్ నాయకులు రాంకుమార్, మొయినుద్దీన్, షరీఫ్,షమ్మి,సబ్బని శ్రీను, పెంట్రాజ్, రమేష్, పప్పు,సూరజ్,మజీద్ నగేష్, గౌస్,సురేందర్ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- 249 కోట్లతో వరద డ్రైయిన్ పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి కావాలి
- 8 కోట్లతో స్లాటర్ హౌస్ నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపుతాం
- ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





7లో

## అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

### ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన సిపిఎం



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని సిపిఎం మండల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చంద్రుగొండ మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి రామిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఇస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కి పని దినములతో సంబంధం లేకుండా ఉపాధి హామీ కూలీలందరికీ ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో జాబితాలో అర్హుల పేర్లు లేవని వెంటనే మళ్లీ సర్వే చేసి అర్హత కలిగిన వారందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విడుదలవారీగా నిరసన కార్యక్రమాలు, ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల ఆర్గనైజర్ పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, రాయి రాజా, ఎస్కే నాగుల్ మీరా, అయ్యన్నపాలెం గ్రామ శాఖ కార్యదర్శి చర్లపల్లి రాజా, కంభంపాటి కాంతారావు, పి వీరభద్రం, దాసరి సీతారాములు, బేతి వంశీకృష్ణ, దాసరి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ నూరు శాతం అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాతత్వం చేస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా 75% వ్యవసాయ రంగం ఉన్నప్పటికీ బడ్జెట్లో 50% నిధులు కేటాయించడమే దీనికి నిదర్శనం అన్నారు. దేశ సరిహద్దుల్లో రైతు నాయకులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కనీసం కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రూ 2 లక్షల రుణమాఫీకి సంబంధించి ఎటువంటి షరతులు లేకుండా చేయాలని, ప్రభుత్వం చెబుతున్న నూరు శాతం రుణమాఫీ జరగలేదన్నారు. లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ఆశలు పెట్టుకున్నారని దాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేని అన్నారు. చనిపోయిన వారికి పట్టేదార్ పాస్ పుస్తకం లేని వారికి సాంకేతిక ఇబ్బందులు ఉన్నవారికి రుణమాఫీ అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ అమలు చేసి రెండు సీజన్లకు సంబంధించిన రైతు భరోసా ఎకరానికి రూ 12వేలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ 2019 డిసెంబర్లో రైతులతో చర్చలు చేసిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నామని వాటితో పాటు రైతాంగ సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంతో నిరసనగా ఢిల్లీకి పాదయాత్ర మొదలుపెట్టిన రైతులను సరిహద్దుల్లోనే అడ్డుకొని వారిపై భాషా వాయు తో దాడులు చేయటం, ముళ్ళకంచెలతో వారిని అడ్డుకోవడం రైతు ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రభుత్వ ప్రయత్నాలు హేయమైన చర్యని అన్నారు. తక్షణమే జాతీయ వ్యవసాయ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలతో చర్చలు చేపట్టి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రైతులకు ఇచ్చిన హామీలను, అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారానికి నూతన ఉద్యమాలను రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం సురేష్, కుమారి హనుమంతరావు, రవి, ఉకే నారాయణ, వాడే లక్ష్మి, నారటి రమేష్, కోటి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, సీతారాం రెడ్డి, సుబ్బారెడ్డి తదితర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు సభలో ఘర్షణ

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలంటూ పట్టుబట్టిన గిరిజన జేఏసీ నాయకులు

### వార్డు సభలో దురుసు ప్రవర్తన ప్రదర్శించిన కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్‌లి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు సభ శుక్రవారం చిట్టిరామవరం బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేశారు. ఈ వార్డు సభలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4 సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే ఏజెన్సీ ప్రాంతమైన చిట్టిరామవరం తండాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎందుకు అమలు చేయడం లేదంటూ గిరిజన జేఏసీ నాయకులు ప్రశ్నించారు. అమలు చేయకపోవడానికి గల కారణాలను గ్రామస్తులకు తెలియచేయాలటూ అధికారులను కోరారు. ప్రజా పాలన అధికారులు స్పష్టతనిస్తుండగా.. స్థానిక వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్ మైక్ తీసుకుని సభ నుండి వెళ్లిపోవాలంటూ గిరిజన జెసి నాయకులపై తన దురుసుతనాన్ని ప్రదర్శించారు. ప్రజా ప్రతినిధి గ్రామ సభ నుండి సభ్యులను వెళ్లి పోవాలంటూ బెదిరించడం ఏంటని గిరిజన జేఏసీ నాయకులు ఆందోళన చేపట్టారు. కాగా పోలీసులు కలుగజేసుకొని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ఏజెన్సీ ప్రాంతమైన చిట్టిరామవరం తండాలో తెల్ల రేషన్ కార్డులు కలిగిన రైతు కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ 12,వేలు ఇచ్చే ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు పూర్ణచందర్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, సీతయ్య, భాస్కర్ నాయక్, వాల్య శ్రీను, జాక్ శ్రీనివాస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శి పై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని టేకులపల్లి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహిస్తుండగా గ్రామపంచాయతీ కార్యదర్శి పై దాడికి యత్నించిన వారిపై శుక్రవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి గ్రామ సభ నిర్వహిస్తుండగా విధులకు ఆటంకం కలిగించి తనపై దుర్భాషలాడినందుకు , దాడికి యత్నించినందుకు టేకులపల్లి పంచాయతీకి చెందిన ఆ మెడ రేణుక, అజ్మీరా భారతి, గుడిపూడి సత్యనారాయణ మరికొందరిపై పంచాయతీ కార్యదర్శి దీప్తి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మహిళలు స్వయం శక్తితో అవకాశాలను అందిపుచ్చుకోవాలి





### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐటీడీఏ పీవో రాహుల్

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా పై చదువులు చదివి ఉద్యోగాలు కోసం ఎదురు చూడకుండా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందిపుచ్చుకొని స్వశక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, అలాగే మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలనిఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం టేకులపల్లి గ్రామంలో నెలకొల్పిన సఖి నాప్కిన్ యూనిట్ ను శానిటరీ నాప్కిన్ యూనిట్ మహిళల సమక్షంలో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన 05 గురు యువతులు రూ 9 లక్షల 90 వేల సబ్సిడీతో రూ 16 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన నాప్కేన్ యూనిట్ ను గిరిజన మహిళలు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. యూనిట్ కాస్ట్ , మిషనరీ నాప్కేన్ల తయారీ గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 16 లక్షల కాస్ట్ తో సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన నాప్కేన్లను మహిళా గ్రూపుల ద్వారా అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ ఏర్పాటుకు 16 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 9, 90,000 సబ్సిడీ మరియు లక్ష65,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 4,95,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని మహిళలు తెలిపారు . నిరుద్యోగులైన గిరిజన యువతులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, ఇక్కడ తయారు చేస్తున్న నాప్కెన్లు గ్రామాలలోని అన్ని గ్రామ సమైక్య సమావేశాలలో, మండల సమైక్య సమావేశాలలో తప్పనిసరిగా మహిళలకు అవగాహన కల్పించి అన్ని గ్రామాలలో కొనుగోలు చేసే విధంగా చూడాలని అలాగే గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయడానికి ప్రయత్నిస్తామని, వైద్య ఆరోగ్య శాఖ వారితో సంప్రదించి మార్కెట్ సౌకర్యం కల్పించే విధంగా చూస్తామని అన్నారు. అలాగే ప్రతి గ్రామంలో విరివిగా ప్రచారం చేయాలని అలాగే కిరాణా షాపులలో కూడా సరఫరా చేసి మహిళలు మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చిన్న తరహా పరిశ్రమను వృద్ధిలోకి తీసుకొచ్చి లాభాల బాటలో నడిచేలా చూడాలని మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ జేడీఎం హరికృష్ణ, ఐకెపి ఎపిఎం రవికుమార్,బాణావత్ పుల్లమ్మ, మాలోత్ కరుణ, గౌస్య, చిట్టెమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం కోటేశ్వరులు నిరుపేదలు

మొదటి పేజీ తరువాయి

### సర్వే అధికారుల పుణ్యమా అని కోటీశ్వరులు నిరుపేదలుగా మారారు

మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సిద్ధం చేసిన జాబితాలో కోటీశ్వరుల కుటుంబ సభ్యుల పేర్లు ఉండటం గమనార్హం, సర్వే అధికారుల పుణ్యమా అని ఇందిరమ్మ ఇళ్ల కోసం కోటీశ్వరులు నిరుపేదలుగా మారారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. సర్వే ను ప్రైవేట్ వ్యక్తులు చేస్తే అవకతవకలు జరుగుతాయని సదుద్దేశంతో ఉన్నత అధికారులు గ్రామస్థాయి అధికారులతో చేపించారు అయినా ఫలితం మాత్రం శూన్యంగా మిగిలిందని, ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల జాబితాలో కోటీశ్వరుల కుటుంబ సభ్యుల పేర్లు, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తున్నారు. లేక పైరవీలకు ఎవరైనా పాల్పడ్డారా అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సర్వేలో అవకతవకలను గుర్తించి నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### పారదర్శకంగా సర్వే:-

మండలంలో సర్వే పారదర్శకంగా జరిగిందని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి తెలిపారు. మండల వ్యాప్తంగా 10 పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్లకు 5550 దరఖాస్తులు వచ్చాయని, అర్హుల జాబితాలో సొంత స్థలం ఉన్నవారు 2071, స్థలం లేనివారు 126 మంది నీ ఎంపిక చేసామన్నారు. ఎంపికల జాబితాలో అవకతవకలను గుర్తించి ఉన్నతాధికారుల ఆదేశానుసారం విచారణ చేపడతామన్నారు. మండల ప్రజలు సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాలలో అభ్యంతరాలు ఉంటే నిఖితపూర్వకంగా ఎంపీడీవో- పంచాయతీ కార్యాలయాల్లో అందజేసి అధికారులకు సహకరించాలన్నారు.

# ఇంటర్ పూర్తయిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి





## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** వివిధ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ప్రిన్సిపల్ చిన్నప్పయ్య తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు 2024-25 విద్యా సంవత్సరం లో అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా కారేపల్లి జూనియర్ కళాశాలను ఆయన శుక్రవారం నాడు సందర్శించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నోముల విజయకుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఇంటర్మీడియట్ అనంతరం డిగ్రీ కోర్సులో జాయిన్ అయ్యే క్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ను మొదటి ఆప్షన్ గా ఎంచుకోవాలని, అందుకు గల కళాశాల వివరాలు తెలియజేస్తూ కళాశాలలో అత్యంత అనుభవము, ఉన్నత విద్యలో పరిశోధన చేసి డాక్టరేట్స్ అత్యధికముగా కలిగిన అధ్యాపక బృందము , సాంకేతిక పరిజ్ఞానంతో సమర్థవంతంగా విద్యాబోధన చేయగల బృందం కలదని, కళాశాల సువిశాల ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులతో, సైన్స్ విద్యార్థులకు విలువైన ప్రయోగశాలలు, వర్చువల్ క్లాస్ రూమ్స్ ,డిజిటల్ క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, ఆర్వో వాటర్ ప్లాంట్ ,పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఉచిత స్కాలర్ షిప్ సదుపాయాలు ఉన్నాయని అదే విధంగా కళాశాల సమీపంలోనే మహిళా విద్యార్థులకు వసతి గృహము, సువిశాల క్రీడా ప్రాంగణం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అత్యంత విలువైన వ్యాయామ శాల కలవని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు బస్సు సౌకర్యం కలదనని, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి బోధన తో పాటు అనేక అంశాలలో కార్యక్రమాలు నిర్వహణ, విద్యార్థుల యొక్క ప్రతిభను గమనించి వారిని వివిధ స్థాయిలలో జరిగే పోటీ పరీక్షలకు ఎంపిక చేసి పంపడం, క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత కళాశాల ఇస్తుందని అన్నారు. కావున విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పై విషయాలను చర్చించి డిగ్రీ కళాశాలలో చేరి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఈ కళాశాలలో ఒక వేదికగా చేసుకోవాలని, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి నాగేశ్వరరావు, డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు,డాక్టర్ రాకేశ్ శ్రీరామ, పాల్గొన్నారు.

# మద్యం దోపిడిని అరికట్టాలి

**బినామీ పేర్లతో మద్యం షాపులను నడుపుతూ మద్యం సిండికేట్ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**జాతీయ వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భద్రాచలం ఆర్డీవో కి వినతి పత్రం అందజేత**

**బెల్ట్ షాప్ లపై వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన ఆర్డిఓ దామోదర్ రావు**



**భద్రాచలం సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో కొంతమంది వ్యక్తులు సిండికేట్ గా ఏర్పడి మద్యమ పేరుతో అక్రమ దోపిడీకి పాల్పడుతున్నారని బడి, గుడి అనే తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యమ అమ్మిస్తున్నారని విచ్చలవిడి మద్యం అమ్మకాలను వెంటనే అరికట్టాలని భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కే, దామోదర్ రావుకు జాతీయ వినియోగదారుల మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జ ట్టి జస్వంత్ వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల పేరు మీద మద్యం టెండర్లు వేసి గిరిజనేతర్లు బినామీ పేర్లతో మద్యం షాపులు నడుపుతున్నారని, భద్రాచలం, దుమ్ముగూడెం చర్ల, బూర్గంపాడు, అశ్వాపురం, పినపాక మండలాలలో బినామీ పేర్ల మీద మద్యం షాపులు నడిపేవారు సిండికేట్ గా ఏర్పడి ప్రతి మండలంలో మద్యం సిండికేట్ ఆఫీసులో ఏర్పాటు చేసి సామాన్యులు త్రాగే కొన్ని బ్రాండ్ల మధ్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు, ఇదే అదునుగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మే వారు అదనంగా రూ 50 లు ఎక్కువ రేటు తో సామాన్య ప్రజలను దోచుకుంటున్నారు, ప్రతి మండలంలో నాలుగైదు మద్యం సిండికేట్ పాయింట్లు ఉంటాన్నాయి. బెల్ట్ షాపులకు బహిరంగంగా మద్యం సరఫరా చేయించి రాత్రి పగలు తేడా లేకుండా అమ్మకాలు జరపడంతో, మంచిది మంచినీరు అయిన దొరకదేమో కానీ మద్యం మాత్రం దొరకడంతో యువతమధ్యమత్తుల జోగుతున్నారు..ప్రతి మండలానికి 500 బెల్ట్ షాపులు తగ్గకుండా వాడవాడలో వీధి వీధిలో గుడి బడి అని తేడా లేకుండా ఉదయం తెల్లవారుజాము నుంచి రాత్రి రెండు గంటల వరకు యదేచ్చగా బెల్ట్ షాపులు నడుస్తూ ఉంటాయి. ఈ బెల్ట్ షాపుల వల్ల దేవాలయాలకువెళ్లాల్సినవారు స్కూలుకు వెళ్లాల్సినపసి పిల్లలు హాస్టల్ దగ్గర్లో బెల్ట్ షాపులు ఉండటం వల్ల మహిళలు విద్యార్థులు చిన్న పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించడమే కాకుండా ఒరిస్సా,సతీష్గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు మద్యం సరఫరా జరుగుతుంది. మద్యం షాపుల కౌంటర్లలో ఉండే వ్యక్తులు ఒక కొత్త దోపిడీకి తెర లేపారు. ఫోన్ పే గూగుల్ పే ఉండవని ఒకవేళ ఫోన్ పే గూగుల్ పే చేస్తే ప్రతి ఒక్క ట్రాన్సాక్షన్‌కి రూ 10 నుంచి 20 లు ఎక్కువ కొట్టాలని దోపిడీ మొదలుపెట్టారు. ఈ దోపిడీతో మందు ప్రియులు గగ్గోలు పెడుతున్నారు.మద్యం బ్రాండ్లు దొరకకపోవడమే కాకుండా కల్తీ మద్యంను సరఫరా చేస్తున్నారని మందు బాబులు వాపోతున్నారు. మద్యం పేరుతో నడిచే ఈ అక్రమ మద్యం వ్యాపారాన్ని వెంటనే నిలిపి వేయాలని ఆయన కోరారు.

**భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కే, దామోదర్ రావు వివరణ..**

మద్యం సిండికేట్ గా కొందరు వ్యక్తులు ఏర్పడి, బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్నవారి పై ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా వసూలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పథకాల లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా జరపబడుతుంది**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనీ, ఎందుకు ఇవ్వలేదో అడిగే హక్కునుసైతం బీఆర్ఎస్ కాలరాసిందన్నారు. నేడు ప్రజలపై లేని ప్రేమను అ పార్టీ చూపిస్తుందన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ప్రజా పాలన గ్రామసభల ద్వారా ప్రకటించడం జరిగిందని వివరించారు. అర్హులైన వారినుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారని,త్వరలోనే వారి జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులో మార్పులు చేర్పులు ప్రక్రియ కొనసాగుతుందని, గ్రామసభలో ప్రకటించిన లిస్టులో పేరు లేదని గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో ప్రతి ఒక్క పథకము అర్హులకు చేరుతుందని పేర్కొన్నారు.కొన్ని రాజకీయ పార్టీలు లబ్ధి, మనుగడ కొరకు అల్లర్లు సృష్టిస్తున్నారని వారి ఆరోపణలు తిప్పికొట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని అల్లాడి నరసింహారావు కోరారు.

# జటంగి వెంకన్న మరణం ఐఎఫ్టియుకు తీరనిలోటు



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-** జటంగి వెంకన్న(జేకే) మరణం ఐఎఫ్టియుకు తీరనిలోటని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొక్కు సారంగపాణి, జె.సీతారామయ్య అన్నారు. శుక్రవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించిన అమరుడు జటంగి వెంకన్న సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు.జటంగి వెంకన్న పోలారంలో గ్రామపంచాయతీ కరోబారుగా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ స్థాపనలో క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. గ్రామపంచాయతీ యూనియన్‌కు జిల్లా అధ్యక్షులుగా ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ గత సంవత్సరం నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లిలో జరిగిన యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలో ప్రధానకార్యదర్శిగా ఎన్నికయ్యాడని అన్నారు.తన అంగ వైకల్యాన్ని లెక్కచేయకుండా నిత్యం యూనియన్ అభివృద్ధి కోసం,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేశాడని అన్నారు.గత ప్రభుత్వం హయాంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంకై జేఏసీ నిర్వహించిన 34 రోజుల సమ్మెలో జిల్లావ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా తిరిగి సమ్మె విజయవంతానికి తీవ్రంగా కృషి చేశాడని,కేసులకు గురయ్యాడని పేర్కొన్నారు.కామ్రేడ్ జటంగి వెంకన్న కార్మికుల కోసం చేసిన కృషి,పట్టుదలను మననం చేసుకొని యూనియన్ అభివృద్ధి కోసం పనిచేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అమరుడు జటంగి వెంకన్న చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి. రాసుద్దీన్, గౌని నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్, రామిశెట్టి నరసింహారావు, ఆదెర్ల అంజయ్య, ఆర్.మోహన్ రావు, పల్లి సుధాకర్, భూక్య తిరుపతి, ఏ.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారజల కర్మాగారం నుండి హెచ్ టు.ఎస్ గ్యాస్ లికేజ్ పై అవగాహన





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వాపురం గౌతమి నగర్ కాలనీలో పర్ణశాల గెస్ట్ హౌస్‌లో భారజల కర్మాగారం నుండి విష వాయువు (హైడ్రోజన్ సల్ఫేట్) విడుదల అయినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు గురించి భారజల కర్మాగారం సేఫ్టీ అధికారి సి యోహాన్ అధ్యక్షతన శుక్రవారం మండల రెవెన్యూ, ఎంపీడీవో, అధికారులు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారాజల కర్మాగార జనరల్ మేనేజర్ జగ్గారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.ఎం. బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇదే తన మొదటి అవగాహన సదస్సు అని , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆయనసూచన తో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఇండియాలోనే అధికంగా హైడ్రోజన్ సల్ఫేట్ ఉత్పత్తితో విజయాలతో నడుస్తున్న ప్లాంట్స్‌లో అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్ ఒకటి అని, దేశం గర్వించదగ్గ ఈ ప్లాంట్ ఇక్కడ నిర్మాణం చేయటం అదృష్టమని, ఈ ప్లాంట్ గత 33 సంవత్సరాలుగా ఎంతో విజవంతంగా నడుస్తుందని తెలిపారు. ప్లాంట్ నడుస్తున్న సమయంలో ఈ విషవాయువు బయటికి 99% రాదు ఒకవేళ ఈ వాయువు విడుదలైనప్పుడు బయట చుట్టూ ఉండే ప్రజలు ఆ సమయంలో తడిగుడ్డను ముక్కుకు అడ్డుగా పెట్టుకుని దగ్గరలో ఉన్నటువంటి సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళాలని సూచించారు. విషవాయువు వెలువడిన సమయంలో ప్లాంట్ వారు సైరన్ మోగించడం జరుగుతుంది కనుక ప్రజలు గమనించి భయభ్రాంతులకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రతలు గురించి చెప్పారు.

**రెవెన్యూ,సెర్ప్, ఎంపీడీవో ప్రజల్లో అవగాహన కల్పించాలి- జి.ఎం.**

భారాజల కర్మాగారం సమీపంలో ప్రాంతంలో ఐదు కిలోమీటర్లు ఉన్నటువంటి చుట్టుపక్కల గ్రామాలలో స్టెరైజేషన్ జోన్ పరిధిలో విషవాయువు విడుదల జరిగినప్పుడు ప్రజలతో ఎక్కువ సంబంధాలు కలిగినటువంటి ఆయా శాఖలుఉద్యోగులు ప్రమాదాల బారిన పడకుండా డ్వాక్రా పొదుపు సంఘాల ద్వారా అవగాహన కల్పించాలని జీఎం సూచించారు. వారితోపాటు రెవెన్యూ, ఎంపీడీవో ఉద్యోగులు సిబ్బంది తప్పకుండా వారి వంతు సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. సేఫ్టీ అధికారి యోహాన్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్లాంట్ నుండి విషవాయువు వెలువడితే కుళ్ళి పోయిన కోడి గుడ్డు వాసన వస్తుందని, ఆ వాసన వచ్చినప్పుడు ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలలో రెవిన్యూ సిబ్బందికి వివరంగా తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మార్చ్4 సేఫ్టీ డే కింద ప్లాంట్ చుట్టుపక్కల 5 కి.మీ దూరం గల గ్రామాలలో నిర్వహించాలని,రోడ్డు మార్గాలలో గోడలకి పెయింటింగ్ లో రాయాలని ,ఫ్లెక్సీలను పెట్టాలని ఎంపిడిఓ వరప్రసాద్ ప్లాంట్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వర్ణ, ఎంపీ ఓ ముత్యాలరావు, బోర్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వేణు, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా వివో లు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలు పరిష్కరించాలి

### నవ చైతన్య యువజన సంఘం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని నవ చైతన్య యువజన సంఘం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబిర్ పాష గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రధానమైన సమస్యలను వారికి వివరించడం జరిగింది. అనంతరం వారు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. డిఎం అండ్ హెచ్ ఓ గారితో చరవాణి లో మాట్లాడారు. స్టాఫ్ నర్సును వెంటనే కేటాయించాలని పూర్తిస్థాయిలో మందులను అందుబాటులో ఉంచాలని పోస్టార్టం మార్చురీ ప్రెగ్నెన్సీ స్కానింగ్ సెంటర్ను ఏర్పాటు చేయాలని చరవాణిలో జిల్లా అధికారికి పాషన్న సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యూత్ బొబ్బిలి నగేష్, ఉపేందర్, ఎం వినయ్ కుమార్, కందుకూరి సంతోష్, మాటూరి అశోక్, పాలకుర్తి ఉదయ్, ఆజాద్, సిపిఐ నాయకులు వాగబోయిన రమేష్, రేసు ఎల్లయ్య, షాహిద్, గడ్డం శీను తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాల వేడుకలు

### ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

### మగవారి కన్నా ఆడవారు అన్ని రంగాల్లో ముందుండాలి

### జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జేఎం స్వర్ణ లత లెనినా






**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్ )-** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి.జాతీయ బాలికల దినోత్సవం ని పురస్కరించుకొని పి జి ఎస్ డబ్ల్యు ఆర్ జెసి నవభారత్ లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి ఎల్ ఎస్ ఏ సెక్రెటరీ భానుమతి పిల్లలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆడపిల్లలు లేనిదే సమాజం లేదని అలాగే మగవారు కన్న ఆడవారు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని తెలిపారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జేఎం స్వర్ణ లత లెనిన మాట్లాడుతూ బాలల హక్కులు, బాల్య వివహాలు, న్యూట్రిషన్ ఫుడ్ గురించి వివరించారు ఐసిడిఎస్ సీడీపీవో లక్ష్మీ ప్రసన్న విద్యార్థులకు బాలిక దినోత్సవ శభాకాంక్షలు తెలిపి బాలల చట్టాలను బాలల అక్రమ రవాణా, హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మిథిలా మాట్లాడుతు బాలికల విద్య మహిళా సమానత్వ మహిళా సాధికారత గురించి అన్ని రంగాలలో బాలికలు ముందు ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ సభ్యులు నిరంజన.ఐసీడీఎస్ సూపర్వైజర్లు రమాదేవి, దీప, సుధతి, కవిత. మాధవి,రత్న కుమారి,అశోక మాలతి., సి డబ్ల్యు సి మెంబర్ సాధిక్ పాషా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికుమారి వారి సిబ్బంది మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ సంతోష రూప జెండర్ స్పెషలిస్ట్ జహేద, సాహితి, ఎస్ ఎఫ్ ఎల్ స్వాతి, అకౌంటెంట్ ప్రియాంక, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ శుభ శ్రీ, రాజమని, సునీత, శారద, వెంకట లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యతో హరితహారంలో పాల్గొన్న ఖాజా గౌస్ మౌనిద్దీన్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** పాల్వంచ డిగ్రీ కళాశాలకు అటానమస్ అర్హత వచ్చిన సందర్భంగా రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదిమ్ వీరయ్య శుక్రవారం నాడు కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో జరిగిన హరితహారం కార్యక్రమంలో పాల్గొనగా ఆయన వెంట ఇల్లందుకు చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, ఐ ఎన్ టి యు సి కేంద్ర కార్యదర్శి మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఉన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### రావలసిన పెండింగ్ వేతనాలు విడుదల చేయకపోతే నిరవధిక సమ్మె శరణ్యం

### సిఐటియు ఆధ్వర్యంలో ఆస్పత్రి ఆర్ఎంఓ కు వినతి పత్రం అందజేత

### సిఐటియు భద్రాచలం కన్వీనర్ ఎంబి, నర్సారెడ్డివెల్లడి



**భద్రాచలం,సూర్య(మేజర్న్యూస్)-** భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి యందు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, కార్మిక ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కన్వీనర్ బాల నర్సారెడ్డి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు విడుదల చేయాలని ఆస్పత్రి ఆర్ఎంఓకి వినతి పత్రం అందజేశారు.సిఐటి పట్టణ కన్వీనర్ బాలనర్సారెడ్డి మాట్లాడుతూ, పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే నిరవదిక సమ్మె శరణ్యమని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ యందు పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, ఉద్యోగులు కార్మికులకు రావలసిన వేతనాలను ఫిబ్రవరి ఒకటో తారీకు నాటికి విడుదల చేయకపోతే ఫిబ్రవరి 2నుండి సిఐటియు ఆధ్వర్యంలో నిరవదిక సమ్మెకు దిగుతామనిఅయన హెచ్చరించారు. ఏరియా హాస్పిటల్లో వివిధ వి భాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్, కార్మికులు సుమారు వందమంది ఉన్నారని అన్నారు.ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కార్మికుల గోడు పట్టించుకునే నాథుడే లేదని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ నుంచి సూపర్నెంట్ దాకా అందరికీ వినతి పత్రాలు ఇచ్చిన స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీ బలరాం నాయక్ కి వినతిపత్రాలు ఇచ్చినా అదేవిధంగా మంత్రులకు ఇచ్చిన కార్మికుల సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలే కడుపులతో పస్తులు ఉంటూ హాస్పటల్ ఎమర్జెన్సీ అని చెప్పి పని చేస్తున్నా అధికారులకు గాని, ప్రజాప్రతినిలో గాని కార్మికులపై దయ కలగడం లేదని ఇటువంటి అనువర్యా పరిస్థితుల్లో ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు వేచి ఉండి ఆలోపు జీతాలు రాకపోతే ఫిబ్రవరి 2వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతారని నర్సారెడ్డితెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఈ విషయంలో జోక్యం చేసుకొని వెంటనే కార్మికుల వేతనాల సమస్యను పరిష్కరించాలని వారికి జీతాలు వచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమా, రమణ, కృష్ణ , రమేష్ , నాగరాజు, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదాం – పివైఎల్






**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) ఇల్లందు మండల జనరల్ కౌన్సిల్ శుక్రవారం కొమరారంలో గుగులోతు దేవన్న నగర్ లో జరిగింది.జనరల్ కౌన్సిల్ కు ముందు పి వై ఎల్ బిగి పిడికిలి జెండాను పివైఎల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ కోటేష్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జనరల్ కౌన్సిల్ ఇస్లావత్ కోటేష్ ఎలుగు శాంతారావు అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు జిల్లా నాయకులు బుర్ర రాఘవులు డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం గ్రామ కార్యదర్శి వాంకుడోత్ శంకర్లు మాట్లాడుతూ సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా ప్రగతిశీల యువజన సంఘం పోరాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతను పెడదారిన నడిపిస్తున్నారని, మత్తు మారకద్రవ్యాలు నిలయంగా మారిందని వారు అన్నారు. యువత మొత్తం ఈ చెడు వ్యసనాలకు లోనై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనికి వ్యతిరేకంగా ప్రగతిశీల యువజన సంఘం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాల అమలులో అనేక అవకతవకలు ఉన్నాయని పేద ప్రజలకు అందకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే అందే విధంగా ఉన్నాయని దీనికి వ్యతిరేకంగా ప్రగతిశీల యువజన సంఘం పోరాడాలని పేర్కొన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కౌన్సిల్లో పాత కమిటీని రద్దు చేస్తూ 17 మందితో కమిటీని ఎన్నుకోవాలి అని ప్రతిపాదించారు. దీన్ని ఈ కౌన్సిల్ ఆమోదించింది.

### నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా అజ్మీర ప్రభాకర్, కార్యదర్శిగా ఎలుగు శాంతారావు కార్యవర్గ సభ్యులుగ బాలావత్ రమేష్ కొమరారం, భయ్యా వెంకన్న కొమరారం, వల్లోజు చంద్రశేఖర్ పోలారం, ఈసాల సురేష్ పోలారం, కోడికృష్ణ పోచారం, అజ్మీరా సీతారాం ఎల్లన్న నగర్, బట్టు ఎర్రయ్య రాఘబోయిన్నగూడెం, బానోత్ మనోహర్ కాలనీ తండా, కారం నాగేశ్వరాపురం, నాలుగు కో ఆప్షన్ గ నియమించారు. ఈ నూతన కమిటీని మండల మాజీ అధ్యక్షులు ఇస్లావత్ కోటేష్ ప్రమాణ స్వీకారం చేయించి పూర్తి బాధ్యతలు అప్పగించడం జరిగిందని ప్రకటించారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వనమా రాఘవ





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు ఖమ్మంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ అయన స్వగృహానికి వెళ్లి గజమాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.వనమా రాఘవ వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మాజీ ఎంపీపీలు బాదావత్ శాంతి, భూక్యా సోనా, కౌన్సిలర్ రుక్మిందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనగాల బాలకృష్ణ, చందు నాయక్, రవిచంద్ర, ఆర్కే , శ్రీరాములు, పూసల విశ్వనాథం, ఆరిఫ్ ఖాన్, నవతన, బొమ్మిడి రమాకాంత్, హైమత్, బంధుగుల శ్రీధర్, మంజుల, వినోద్, మజీద్, గౌస్, కొయ్యాడ శీను, సురేందర్, రామారావు, బాచి, పూల రవీందర్, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రాజీనామా చేసి పాలేరులో పోటీ చేసి గెలిచి చూడు



### – గ్రామసభల్లో ప్రజా ఆందోళన వెనుక బీఆర్ఎస్ పార్టీ ఉందని చెప్పటం మీ మూర్ఖత్వం
### -గ్రామ సభల్లో పోలీసు పహారా ఎందుకు, -ఎం ఎల్ సీ, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మధు
### – కాంగ్రెస్ చాతకాని తనం బయట పడింది:మాజీ శాసనసభ్యులు సండ్ర

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు రోజులుగా చేస్తున్న హడావుడి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓట్లు వేశామని అని భావిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ , పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సభల్లో ఏ ఒక్క చోట కూడా గొడవలు లేకుండా గ్రామ సభలు నిర్వహించలేదన్నారు. ఏ ఒక్క గ్రామ సభల్లో కూడా ఏ ఒక్క ఎమ్మెల్యేలు కానీ మంత్రులు పాల్గొనలేదు, ప్రజలు గ్రామ సభల్లో పేరు రాగానే ఇళ్లు, రేషన్ కార్డులు వచ్చాయని భావిస్తున్నారు, లిస్ట్ లో ఎలిజిబుల్ లిస్ట్ చదవడం లేదని లిస్ట్ చదివితే అక్కడే అధికారులకు, నాయకుల గుడ్డలు ఊడదీసి కొడతారని అన్నారు. ఇళ్లలో పనులు చేసుకునే వారికి మాత్రం పేరు రాలేదు కాని ఇంటి యజమానులకు మాత్రం లిస్ట్ లో పేరు వచ్చిందన్నారు. ఇందిరమ్మ కమిటీ వాళ్ళు బీఆర్ఎస్ పార్టీ ని మినహాయించి, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, టీడీపి పార్టీలు కలిసి కమిటీలు వేశారని, ఆ కమిటీ వాళ్ళు కూడా ధర్నా లు చేస్తామని చెప్తున్నారని పేర్కొన్నారు. గ్రామ సభలను వ్యతిరేకిద్దమంటే మేమే ఘర్షణలకు బాధ్యులం అంటారని వ్యతిరేకించడం లేదని, ప్రజలే స్వచ్ఛందంగా గ్రామ సభల్లో తిరగబడ్డారని అన్నారు. ఘర్షణ లు వెనక బి ఆర్ ఎస్ ఉందని చెప్పడం అవివేకమన్నారు. కాంగ్రెస్ పార్టీ దగుర్భాజి సర్వేల వలన ఘర్షణలు చెలరేగుతున్నాయి, మీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడ మీ సర్వే నీ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. దరఖాస్తు తీసుకున్నట్లు ఎటువంటి రశీదు కూడా ఇవ్వడం లేదన్నారు. మేము ఏ ఒక్కరినీ రెచ్చగొట్టడం లేదు, ఏ మంత్రి, ఎంఎల్ఏ లు గ్రామ సభల్లో కూర్చొన్నారా! అని ప్రశ్నించారు. బీ ఆర్ ఎస్ కు డిపాజిట్ లు కూడా దక్కవు అంటున్నారు, నీకు నిజంగా చేతనైతే నువ్వు రాజీనామా చేసి ఎన్నికలకు రా మా కందాళ ఉపేందర్ రెడ్డి పై పోటీ చెయ్ నీకు డిపాజిట్ కూడా రాదన్నారు. ప్రతి గ్రామ సభ దగ్గర పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు పోలీసుల బందోబస్తు లేకుంటే ప్రజలు మిమ్మల్ని కొడతారని భయమా ,పోలీసులను పెట్టీ గ్రామ సభలు పెట్టే పరిస్థితికి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీ విడిచి పెట్టదని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, భరోసా లో ఎవరికైతే అన్యాయం జరిగిందో వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందన్నారు. మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ ప్రదేశాల్లో, జ్యోతి రావు ఫులే భవన్ లో దరఖాస్తుల స్వీకరణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో మంత్రుల ద్వారా స్వీకరణ, కల్లెక్టర్ల ద్వార గ్రేవేన్స్ డే లో స్వీకరణ, ఇన్ని విధాలుగా స్వీకరించాక – హామీల అమలుకు మాత్రం చేతులు రావట్లేదన్నారు. ఇన్ని లక్షల దరఖాస్తులు వచ్చాక మీరు, పరిశీలించడానికి ఎంత సమయం తీసుకుంటారు. ఈ నెల 26వ తారికున తుది జాబితా విడుదల చేస్తాం అని ప్రకటించారు, మరి గ్రామ సభలు అయ్యేదాకా దరఖాస్తులు చేసుకోమన్నారు, మరి వాటిని కూడా దీనిలో చేరుస్తారా అని ప్రశ్నించారు. సంవత్సర కాలం దరఖాస్తులు తీసుకున్నారు, మరి అమలుకు ఎన్ని సంవత్సరాల కాలం కావాలన్నారు.






దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం లా మారింది.. ఎన్నిసార్లు పేదలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మీ వైఫల్యం తో..గ్రామాల్లో ప్రజలు వర్గాలుగా విడిపోతున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీ గా ఉండి మేము ఎక్కడ కూడా గ్రామ సభలు వ్యతిరేకించమని పిలుపు నివ్వలేదు, మేము కూడా అవి ప్రశాంతంగా జరగాలి అని అనుకున్నాం, మేము పిలుపు నిచ్చినట్లయితే, ఎక్కడ కూడా ఒక సభ జరగదు, ఇది ప్రజలకు మంచి జరుగుద్ది అని మేము ఎక్కడ మేము అడ్డుకోలేదు. కానీ మీ భస్మా సుర తెలువులు బయట పెట్టుకున్నాక మీరే, ప్రజల ఆగ్రహానికి లోనవుతారని అన్నారు. ఈ సమావేశం లో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల (ఆర్ జె సి) కృష్ణ, మాజీ తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఖమ్మం మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ & కార్పొరేటర్ కర్నాటి కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ఖమ్మం టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు బాదావత్ బాలాజీ, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ, ఉద్యమకారులు పగడాల నరేందర్ % డ% తదితర నాయకులు పాల్గొన్నారు.విలేకర్ల సమావేశం అనంతరం రాజ్యసభ సభ్యుడు వద్ధిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో వద్ధిరాజు రవిచంద్ర చేత కేక్ కట్ చేయించారు.

## ఎంపీ వద్దిరాజుకు కేసీఆర్ ఆశీస్సులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులు అందుకున్నారు.ఎంపీ రవిచంద్ర తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ గారిని శుక్రవారం సాయంత్రం కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు.ఈ సందర్భంగా కేసీఆర్ ఎంపీ వద్దిరాజుకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### –అడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీజ.





**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నారి ప్రోగ్రాం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివా హాలు, మంచి స్పర్శ ,చెడు స్పర్శ, మాద కద్రవ్యాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. పదో తరగతి విద్యార్థులు 10/10 జిపిఏ సాధనకు ఉపా ధ్యాయులు చొరవ తీసుకోవాలని కోరా రు. కెరియర్ గైడెన్స్ పై అవగాహన కలిగించారు. కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య, డాక్టర్ మౌనిక, డాక్టర్ లాస్య, గురు ప్రసాద్, అరుణ, పుష్పరాణి, లీగల్ సెల్ అంజలి, సఖి సరిత, ఉపాధ్యాయులు కస్తూరి విజయలక్ష్మి, పుల్లయ్య, శంకర్రావు ,చంద్ర ప్రకాష్, వర్జినియా, రాంబాబు, నరసింహారావు, సులోచన, భీమ్ సింగ్ ,హత్తి రామ్, వీరయ్య పాల్గొన్నారు.

## ఐక్యత చాటుదాం.. ఇళ్ల స్థలాలను సాధిద్దాం..

### -రేపు అంబేద్కర్ కి వినతి పత్రం ఇద్దాం,-జర్నలిస్టుల సమావేశంలో నేతలు..
### -ఈ కార్యక్రమానికి జర్నలిస్టులంతా విస్తృతంగా హాజరు కావాలి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాల సాధన కోసం ముందడుగు వేయాలని సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని మూడు యూనియన్ల ఉమ్మడి సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఖమ్మం నగరంలో శుక్రవారం టిఎన్జీవో స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మూడు యునియన్లు, హౌజింగ్ సొసైటి సమావేశంలో ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇళ్ల స్థలాల సాధనలో భాగంగా ఒకవైపు లాబీయింగ్ ప్రక్రియను కొనసాగిస్తూనే మరొకవైపు జర్నలిస్టుల ఆవేదనను ప్రపంచానికి తెలియ చెప్పాలని అభిప్రాయపడింది. మూడు యూనియన్ల సమావేశంలో విస్తృతమైన అభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని అంది పుచ్చుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వాలని జాయింట్ యాక్షన్ కమిటీ తీర్మానించింది. ఇందులో భాగంగా ఇళ్ల స్థలాలు కోరుకునే ప్రతి జర్నలిస్టు సోదరుడు జనవరి 26 ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని పిలుపునిచ్చింది. అంబేద్కర్ కి మన న్యాయమైన డిమాండ్ ని తెలియజెప్పి ఇళ్ల సాధనల కొరకు ప్రభుత్వాన్ని అధికారులను కదిలించి త్వరితగతిన మన సమస్యను పరిష్కరించే గొప్ప మనసును ఇవ్వాలని అంబేద్కర్ గారిని కోరబోతున్నాం అని సమావేశం పేర్కొంది. తదుపరి దశలవారీగా జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి ఇంటి స్థలాన్ని సాధించుకుందామని తెలియజేసింది. జనవరి 26 ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గరకు ప్రతి జర్నలిస్టు సోదరులు తన వంతుగా తరలిరావడంతో పాటు మిగతా వారందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా పిలుపునిచ్చింది. టి యు డబ్ల్యు జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టి.యు.డబ్ల్యూ.జే. (టి జే ఎఫ్) ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, టి యు డబ్ల్యు జే ఐ జే యు రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ , నర్వనేని వెంకట్రావు , నలజాల వెంకట్రావు, ఫెడరేషన్ నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, హౌజింగ్ సొసైటి అధ్యక్షుడు కనకం సైదులు, సొసైటి ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ట్రెజరర్ సాంబశివరావు, సీనియర్ జర్నలిస్టులు మైసా పాపారావు, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజినీ కాంత్, మనుకొండ రవి కిరణ్, పసునూరి మహేందర్, వంగూరి ఈశ్వరి, సత్యనారాయణ, కొరకొప్పుల రాంబాబు, మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి....

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-249 కోట్లతో వరద డ్రైయిన్ పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి కావాలి**

**-8 కోట్లతో స్లాటర్ హౌస్ నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక**

**-ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపుతాం**

**-ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ లో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, 3 కోట్ల 95 లక్షలతో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని, ఇది వైద్య కళాశాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజులలో కూడా రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నివాసాలు కోల్పోయే పేదలకు స్థలం, ఇంటి నిర్మాణం చేసి అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో వచ్చిన వరద పరిస్థితులు పునరావృతం కావద్దని 249 కోట్లతో డ్రైయిన్ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని, వేసవికాలం లోపు పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, దీనికి అనువైన స్థలాన్ని వెంటనే ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని మంత్రి కమీషనర్ కు సూచించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ కోసం మౌళిక వసతుల కల్పనకు 8 కోట్ల 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గణతంత్ర దినోత్సవం నాడు శంకుస్థాపన చేయాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఉన్న మున్సిపల్ పార్కులను శుభ్రం చేస్తూ, సాయంత్రం ప్రజలు ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలను మంజూరు చేస్తున్నామని, ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో 5 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు సంబంధించి రోప్ వే పనులు 30 కోట్లతో చేపట్టామని, వీటికి త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. మనం చేపట్టే పనులు సకాలంలో పూర్తి కావడంతో పాటు నాణ్యతతో ఉండాలని, 10 కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు. రాబోయే 6 నెలల్లో ఖమ్మం పట్టణం రూపు రేఖలు మారిపోయాయనే మంచి పేరు రావాలని, ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు చేసే పనులకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని రైతులకు ఖమ్మం నగరంలో అవసరమైన వస తులు కల్పించాలని, రైతుబజార్ లో సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు తాజా కూరగాయలు, పండించిన రైతులకు లాభం జరిగేలా చూడా లని, రైతులు ఆయిల్ పామ్ వేయాలని, మండలంలోని 30 చెరువులు ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నింపే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.





కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, మంత్రి సూచనల ప్రకారం కార్పోరేషన్ లో విలీన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. నూతన పథకాల అమలుపై ఈ డివిజన్ లో వార్డు సభ ప్రశాం తంగా జరి గిందని, నూతనంగా వచ్చిన 500 దరఖా స్తులను పరిశీలించి అర్హులైన జాబితాను త యారు చేస్తామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలింపు వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామని, పారిశుద్ధ్య ఇన్స్ పెక్టర్ పని తీరును సైతం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. నగర పురపాలక సంస్థ పని తీరు పై సలహాలు, సూచ నలు, ఫిర్యాదులు స్వీకరించేం దుకు నగరంలో ఒక వేయి ప్రదేశాలలో క్యూఆర్ కోడ్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫోన్ నెంబర్ 8333 833 696 ఏర్పాటు చేశా మని, వీటికి వచ్చే ఫిర్యాదులను 24 గంటలలో పరిష్కరిస్తామని అన్నారు.

సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరం సరిహద్దుల్లో 7 బౌండరీలను గుర్తించి అక్కడ స్వాగత బోర్డులతో పాటు సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో జనవరి 25న శనివారం రోజున ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని అవసరమైన వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీవో నర్సిం హారావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-జాతీయ బాలికల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**








**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బేటీ పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ ఫ్లెక్సీ పై సంతకం చేశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొణిజెర్ల మండలం తనికెళ్ళ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ ను కలిసి, ముచ్చటించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ చూడాలని ఆశించిన విద్యార్థినుల కోరిక మేరకు కలెక్టర్ తన చాంబర్ ను చూపించారు. చాంబర్ లో కలెక్టర్లుగా పనిచేసిన వారి జాబితా చూపించి, ఖమ్మం జిల్లాలో అనేక మంది గొప్ప అధికారులు కలెక్టర్లుగా పని చేశారని, ఆర్బిఐ గవర్నర్ గా పని చేసిన సుబ్బారావు సైతం గతంలో జిల్లాలో సేవలు అందించారని తెలిపారు. కలెక్టరేట్ లో సుమారు 62 శాఖలు విధులు నిర్వహిస్తున్నాయని, అధికారులు తమ తమ శాఖల కార్యకలాపాలు చేపట్టడంతో జిల్లాలో అధికార యంత్రాంగం సజావుగా నడుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టరేట్ లో శాఖలు, కార్యకలాపాల గురి ంచి అవగాహన కల్పించారు. గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి, బాలికలకు సమా నంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందు బాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగి ంచుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశిం చుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు .

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆశీస్సులు అందరికీ ఉండాలి

**-సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్ట్ కల సహకారమైంది**

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**





వైరా నియోజకవర్గ కేంద్రంలోని శాస్త్రా నగర్ శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సత్య సాయి సేవ సమితి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్య సాయి బాబా ఆశీస్సులు తో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని వ్యవసాయ రంగం పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరారు సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్ట్ కల సహకారమైందని అన్నారు ఆ సత్య సాయి బాబా ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్త వెంకటేశ్వరరావు సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ కాప మురళీకృష్ణ శ్రీరామన అచ్యుత్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ నూకల శ్రీనివాసరావు ఏపూరి రాజారావు నూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ రంగా వాసవి వజ్జినేపల్లి సునీత సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు కారణం 90శాతం మానవ తప్పిదాలే

## – మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య





**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )–** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయం ఆవరణలో వాహనదారులు, డ్రైవర్లు, లెర్నింగ్, డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన దరఖాస్తుదారులు, వివిధ వర్గాల ప్రజలకు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల్లో 90శాతం మానవ తప్పిదాలే ప్రధాన కారణమని పేర్కొన్నారు.మన మైండ్సెట్ను మార్చుకుంటే ప్రమాదాలను తగ్గించే అవకాశం ఉందని,వేలాది ప్రాణాలను కాపాడొచ్చన ని ఆయన తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు వివరించారు. రోడ్డు డిజైన్, రోడ్డు పరిస్థితి, వాహన నాణ్యత, వాతావరణ ప్రభావం,ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి.. అయితే, ఈ పరిస్థితులను అధిగమించేందుకు అజాగ్రత్తను విడిచిపెట్టి సహనంతో, నైపుణ్యంతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ భద్రతపై జాగ్రత్తగా ఉంటే, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణాలను రక్షించడం సాధ్యమవుతుంది అని సూచించారు.

**–యువతకు ప్రత్యేక సందేశం**

యువతలో వేగం, నిర్లక్ష్యం, అజాగ్రత్త ఎక్కువగా ఉంటాయని వాటిని విడనాడి సమాజాన్ని తన కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని అప్పుడు సురక్షితముగా చేరుతారని కానీ యువ త వేగముతో వాహనాలు నడిపి ప్రమా దాలకు గురై తమ ప్రాణాలు కోల్పోతు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వారు జాగ్రత్తలు పాటించకుండా ప్రమాదాలకు గురై మరణిస్తే ఆ పిల్లల తల్లిదండ్రులు మనోవేదనకు కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు...

**వేగం కంటే ప్రాణం ముఖ్యం**

వేగం వద్దు ప్రాణం ముద్దు అనే అంశాన్ని గుర్తుంచుకోవాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రధానంగా డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకండి.హెల్మెట్, సీట్బెల్ట్ తప్పనిసరి.మద్యం సేవించి వాహనం నడపకండి.

రోడ్డు గుర్తులను గమనించండి... అనే వంశాలతో రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో తమ పనులపై వచ్చిన వాహనదారులు భద్రతా నా బాధ్యత అనే నినాదంతో రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎం వి ఐ సంఘం వెంకట పుల్లయ్య వాహనదారులతో ప్రతిజ్ఞ చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుల్ కె. రవి, ఇతర అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ

**–సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి, –ఎస్పీ రోహిత్ రాజు**





**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు .అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు.ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను ఆ కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో–ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సైలు రవి,జుబేదా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య ఉడాన్ క్రీడల ప్రారంబోత్సవం

**–క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయి– నరేష్ కుమార్ (అడిషనల్ డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్)**



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

స్థానిక పుట్టకోట రోడ్డున గల శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ నందు ఉడాన్ క్రీడల శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిప్యూటీ కమిషన్ ఆఫ్ పోలీస్ నరేష్ కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి సునిల్ రెడ్డి , కార్పొరేటర్ కరుణ సైదుబాబు టెన్నిస్ కోచ్ నాగరాజు , జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభించారు. నరేష్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల మానసిక స్థితిని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. సునీల్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ ,సహకార నైపుణ్యాలు మెరుగవుతాయని తెలుపుతూ,జిల్లాలోనే గ్లోబల్ విస్తా పాఠశాల ప్రాంగణంలో అత్యుత్తమ, నాణ్యమైన కోర్టులు ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అభినందించారు.శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఈ క్రీడలు పరిష్కార్ మార్గాన్ని చూపుతాయన్నారు కార్యక్రమంలో విద్యార్థులు టెన్నిస్, బాస్కెట్ బాల్, వాలీబాల్, కోకో, క్యారమ్స్, చెస్, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో పోటీ పడతారని తెలియజేశారు. శారీరికంగా బలంగా ఉంటే మానసిక వికాసాన్ని కలిగి ఉంటారని తెలిపారు.విజయం పట్ల అభిరుచికి, విద్యార్థుల మధ్య ఐక్యతకు ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థుల శారీరక, ఎదుగుదలకు క్రీడలు తోడ్పడతాయని కరుణ సైదుబాబు తెలిపారు.ఈ క్రీడా కార్యక్రమంలో మొత్తం 1500 మంది విద్యార్థులు వారి పేర్లను నమోదు చేసుకున్నారు.కార్యక్రమంలో పాఠశాలల ఏ.జి.మ్ చేతన్ మాధుర్, జయప్రకాష్, విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బాలకృష్ణ , ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు

**–ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** రాజ్యసభ సభ్యులు, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ ( వైస్ ప్రెసిడెంట్) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు శుక్రవారం పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేసిన కృషి మరువలేని అన్నారు. ఈ క్రమంలోనే ఆయన ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పాలు పండ్లు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారి మణిదీప్, మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు ఆకుల పిచ్చయ్య, సుమన్, చెవ్వ వెంకట్, మారం సుబ్బారావు,గొల్లపల్లి కోటి, గవర రాము,కోడూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్ హై స్కూల్లో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).** గర్ల్ చైల్డ్ ఎంపోర్మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో (gcec) శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్ హైస్కూల్లో జాతీయ బాలిక దినోత్సవ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టీవీ ఆర్ఎన్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో అంజమ్మ ఆశ వసంత కమల కరాటే శిక్షకురాలు చేయడం సభ్యులు కళ్యాణి శకుంతల పాల్గొని ప్రసంగించారు. మహిళా సాధికారిత సాధించే దిశగా ముఖ్యంగా బాలికలు అన్ని రంగాలలో విజయం సాధించే విధంగా ముందుకు సాగాలని వారు మాట్లాడారు. బాలికల రక్షణకు షి టీములు ఎలా పనిచేస్తున్నాయో వారు వివరించారు. స్త్రీలకు మహిళలకు బాలికలకు ఎప్పుడైతే ప్రమాదం ముంచుకొస్తుందని తెలిసినప్పుడు వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని, సైబర్ నేరాల నుండి రక్షణ స్వీయ రక్షణ రక్షణ పొందాలన్నారు. స్వయం క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలిపారు.

# జిల్లా స్థాయి క్రీడ పోటీలలో విజేతగా యస్.బి.ఐ.టి విద్యార్థులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఈ నెల 22, 23 తారీఖులలో భద్రాద్రి కొత్తగూడెం రుద్రంపూర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళా శాలలో జరిగిన జిల్లా స్థాయి పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 లో యస్.బి.ఐ.టి. డిప్లోమా విద్యార్థులు కబడ్డీ లో మొదటి బహుమతి సాధించి చాంపియన్ గా నిలిచారు. లాంగ్ జంప్ లో తృతీయ బహుమతి మరియు షాట్పుట్ లో రెండవ బహుమతి సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, ఏ.ఒ. జహిరుద్దీన్, పి.డిలు జగదీష్, వెంకటస్వామి, శివాజి అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

# ప్రజా ప్రభుత్వం అధికారులకు అండగా వుంటుంది

## –తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

నగరం లోని వి.డి.ఓస్ కాలని లో మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నూతన సంవత్సర డైరీని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత కోపరేటివ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ, టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు ఇది ప్రజా ప్రభుత్వమని ఉద్యో గులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ టి.జీ. ఓస్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కట్టా కిషోర్ కార్య దర్శి డాక్టర్ పి.విజయ్ కుమార్ ట్రెజరర్ జి రమేష్‌టీఎన్జీవో జిల్లా అధ్య క్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు కార్యదర్శి కొణిదల శ్రీనివాస రావు టీజీవో జిల్లా ఉపాధ్యక్షులు జి. ఉషశ్రీ, మల్లెల రవీంద్ర ప్రసాద్, శీలం రామ కిషోర్ రెడ్డి, కనపర్తి వెంకటేశ్వర్లు, డాక్టర్ అనంత హరీష్, జి కృష్ణ సంయుక్త కార్యదర్శులులి ఎం సతీష్, పి.సుధా రాణి, డాక్టర్ బి రాంబ ాబు, వై మంజుల, జె. పుష్పరాజ్, కృష్ణవేణి ఆర్గనైజింగ్ సెక్రటరీస్ డి బాలాజీ, జి భాస్కర్, ఎం.డి.జహీరుద్దీన్, కె. విజయలక్ష్మి, ఏం గోపాలకృష్ణ, ఎంఏ గౌస్, పబ్లిసిటీ సెక్రటరీ డి.అరుణ కుమారి బి శారద కల్చరల్ సెక్రెటరీ గుమ్మడి మల్లయ్య ఆఫీస్ సెక్రటరీ ఎం.డి.తాజుద్దీన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీ తమ్మిశెట్టి శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ యం .వెంకటేశ్వర్లు, కె పాటిల్, కరుణశ్రీ ,చిరంజీవి జేఏసీ నాయకులు



వెటర్నరీ అసిస్టెంట్ సివిల్ సర్జరీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేష్ , ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్, తెలంగాణ ఎక్సైజ్ గెజిటెడ్ సంగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, కృష్ణ, రామ్మూర్తి, జీ.జే.ఎల్. ఏ కార్యదర్శి నాగేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రరీ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క ప్రసా ద్ బాబు, ఫణి కుమార్ , తెలంగాణ ఇంటర్ విద్య ఫోరం జిల్లా బాధ్యతలు శంకర్, విన య్, తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఉపేందర్, అశోక్, ఎంపీఈవో జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ, తెలంగాణ గెజిటెడ్ కోఆపరేటివ్ యూని యన్ అధ్యక్షులు శ్రీనివాసరావు నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్, కార్యదర్శి కంపాటి రమణ, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి వేణుగోపాలరావు, యుటిఎఫ్ నాయకులు రంజాన్‌టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకన్న, దుర్గాప్రసాద్, జైపాల్, బాలకృష్ణ, లలిత , తాళ్లూరి శ్రీలత, రాధాకృష్ణ , ఆయుష్ ప్రకాష్వివిధ విభాగాల జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**వైరాసూర్యమేజర్ న్యూస్:-ం**





వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం సమీపంలో ఉన్న శ్రీ సత్య సాయి వేద పాఠశాల నందు శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవం మూడు రోజులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు శ్రీ సత్య సాయి బాబా వారి సృష్టించిన దివ్య మంగళసూత్రం చేత కళ్యాణని కూర్చున్న దంపతులచే కళ్యాణం వైభోగం నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి 400 మంది జంటలు ఈ సీతారామ కళ్యాణం లో పాల్గొని పూజలు నిర్వహించారు ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వర పూజ పుణ్యవచనం రుద్రాభిషేకం గో పూజలు నిర్వహించారు జిల్లా నలుమూలల నుండి శ్రీ సత్యసాయి సేవా సంస్థల భక్తులు జిల్లా సేవాదళ్ సమన్వయకర్తలు సమితి కన్వీనర్లు విచ్చేసి భక్తులకు సేవలందించారు శ్రీ సీతారాముల కళ్యాణం తిలగించేందుకు వివిధ మండలాల నుండి సత్యసాయిబాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు విచ్చేసి కళ్యాణ వైభవాన్ని తిలకించారు శ్రీ సీతారాముల కళ్యాణం ను వేద ఘనపాటులైనా ఇరవై నాలుగు మంది చే కల్యాణ నిర్వహించారు కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర అధ్యక్షులు పి వెంకట్రావు జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర రావు సమితి కన్వీనర్ సిహెచ్ శేష సత్య కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ జంధ్యాల గౌరీనాథ శాస్త్రి శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ పుట్టపర్తి ఉపాధ్యక్షులు ఆర్ జె రత్నాకర్ కార్యదర్శి బ్రహ్మశ్రీ కరెడ్ల సూర్యనారాయణ సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ శ్రీ ష్ణ చంద్రశేఖర్ సత్య సాయి సేవా సంస్థల భక్తులు డాక్టర్ కాపా మురళీకృష్ణ చింతోజు నాగేశ్వరరావు కన్యదారి హనుమాయమ్మ వేద పాఠశాల అధ్యాపకులు దుబ్బాక కుమార్ శర్మ చింతలపూడి వెంకటేశ్వరరావు శ్రీరామన అచ్యుత్ జిల్లా మహిళా కోఆర్డినేటర్లు జిల్లా మహిళా కార్యవర్గం తదితరులు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# వైరాలో భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరా నియోజకవర్గ కేంద్రంలోని శాస్త్రా నగర్ శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహో త్సవాలు నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మ ంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సత్య సాయి సేవ సమితి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్య సాయి బాబా ఆశీస్సులు తో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి సాం ధ్యంలో తెలం గాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని వ్యవసాయ రంగం పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరారు సీతారామ చంద్రస్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్ట్ కల సహకారమైందని అన్నారు ఈ కార ్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్త వెంకటేశ్వరరావు సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ మురళీకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైవర్లను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## – డ్రైవర్స్ డే సందర్భంగా సత్తుపల్లి డిపో డ్రైవర్ లను సన్మానించిన,ఎం వి ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిఐ టీ కిరణ్, డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి .

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




విధి నిర్వాణలో ఉన్న డ్రైవర్లను ప్రతి ఒక్కరు గౌరవించాలని సత్తుపల్లి ఎమ్ వి ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిఐ టి కిరణ్, సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కోరారు. శుక్రవారం సత్తుపల్లి డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు డిపో మేనేజర్ యు రాజలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం డ్రైవర్ లందరికీ గులాబీలు అందజేస్తూ డైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లను గౌరవించాలని, అంకితభావంతో పనిచేస్తూ వారి గమ్యే స్థానాలకు భద్రంగా చేరవేస్తున్న డ్రైవర్లందరికీ డ్రైవర్స్ డే శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిపో గ్యారేజీలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతతో వ్యవహరించడం వల్లనే ప్రమాదాల నివారణ జరుగుతుందని వక్తలు డ్రైవర్లను కొనియాడారు. డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దేశంలో ప్రమాదాల సగటు ను తగ్గించడంలో డ్రైవర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. సరియైన నిద్ర, అప్రమత్తతోనే ప్రమాదాలను నివారించవచ్చునని ఆమె ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సత్తుపల్లి డిపోలో 20 సంవత్సరాలుగా ప్రమాద రహిత డ్రైవర్లుగా గుర్తింపు పొందిన డ్రైవర్లు అబ్దుల్ గఫార్ శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన మెకానిక్ అమర్నాథ్ను , శ్రామిక్ మహేంద్ర లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తో పాటు అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, టి ఐ త్రీ సుబ్బారావు, కాంతారావు, బాలస్వామి, ఈ డబ్ల్యూ బి మెంబర్స్ సైదా రెడ్డి, పద్మావతి, ఏడీసీలు, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రక్రియగా సంక్షేమ పథకాలు

## – ఖమ్మం డీపీఓ ఆశాలత

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనని ాగుతాయని జిల్లా పంచాయతీ అది .కారి ఆశాలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముష్టికుంట్ల, బోనకల్, ఆళ్లపాడు గ్రామాల్లో అర్హతలు ఉండి సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు రాని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆమె పరిశీలించారు. ముష్టికుంట గ్రామంలో మహిళలు గురువారం జరిగిన గ్రామ సభలో సంక్షేమ పథకాలకు అర్హులై వున్న తమ పేర్లు ఎంపిక జాబితాలో రాలేదని డిపిఓ ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో తమ పేర్లు లేవని ఎవరూ బాధపడాల్సిన పనిలేదని, అర్హుల జాబితాలో తమ పేరు లేకపోయిన ఎవరూ బాధపడవద్దని ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు తీసుకునే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. జాబితాలో పేరు లేని వారు ఆందోళన ఆందోళన పడాల్సిన పని లేదని, ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చని వారికి అర్హత ప్రకారం పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని, అర్హుల ఎంపిక నిరంతరం సాగుతుందన్నారు. జాబితాల్లో అనర్హులు ఉంటే సమాచారం ఇస్తే విచారించి తొలగిస్తామన్నారు. గ్రామ సభలో చదివిన జాబితా ఫైనల్ కాదని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులైన వారికి ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లతో పాటు తదితర పథకాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రమణ్య శాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు కోలా రాజేశ్వరి, శివశంకర్, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పీ .ఆర్ సీ.అమలు చేయాలి

## -విశ్రాంత ఉద్యోగులుల వినతి





**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే & విస్తృత కార్యవర్గ సమావేశం ది 24-1-2025శుక్రవారము న పి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన.మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య సూరి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.ఆర్థిక నివేదికను యన్.పెంటయ్య,ప్రవేశ పెట్టగా సభ్యులు చర్చించి ఆమోదించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పట్ల ఉదాసీనంగా ఉంటుందని ప్రభుత్వాలు మారినా నేటికి సమస్యలు పరిష్కారం కాలేదని వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ పరిష్కారం చేయాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య, మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కు 2023 జనవరి నుండి నేటి వరకు అయిదు డీ ఆర్.లు పెండింగ్ పెట్టిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కు పెండింగ్ లో ఉన్న అయిదు డీ ఆర్ లు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి వేణు.మాట్లాడుతూ గత మార్చి నుండి రిటైర్ అయిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన రిటైర్మెంట్ ఇవ్వకుండా యిబ్బంది పెట్టడం సరైనది కాదని వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు గారు మాట్లాడుతూ 2023 జూలై నుండి అమలు కావాలసిన పీ.ఆర్ సి నివేదిక ను వెంటనే తెప్పించి అమలు చేయాలని,రాస్త్రా ఆర్థిక పరిస్థితి భాగా లేదని 2023 జనవరి నుండి అమలు కావాలసిన డీ.ఆర్ లు వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల భాగస్వామ్యంతో రాష్ట్ర స్థాయి లో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలి అని రాష్ట్ర ప్రభుత్వము ను డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఉపాదిక్షులు బొర్రా రాజా గారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అవసరమైన అన్నిరకాల సహకారం తను అందిస్తానని అన్నారు.మరొక విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్. మాట్లాడుతూ మన జిల్లా రాష్ట్ర మంత్రులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు.యింకా ఈ కార్యక్రమంలో మధిర యూనిట్ అధ్యక్షులు వేంకటేశ్వరరావు ,తల్లాడ అధ్యక్షులు శేషభూషణం ,నేలకొండపల్లి అధ్యక్షులు రంగారావు , వైరామున్సిపల్ చైర్మన్ జయపాల్ ,జిల్లా కౌన్సిలో చల్లా కృష్ణారావు.,అసోసియేట్ అధ్యక్షులు వాస్ దాస్ ,సుబ్బయ్య ,శారద,సిహెచ్ యస్వీ ప్రసాద్ ,సామినేని వెంకటేశ్వర్లు ,బోడ పంతులు మరియు వైరా ఏ. టీ. ఓ ప్రసన్నకుమార్ ,వైరా ఏస్. టీ. ఓ ఎల్లయ్య గారు,ఖమ్మం ఏస్. టీ. ఓ వేలాద్రి. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ,యస్.బి.ఐ మేనేజర్ వెంకటరెడ్డి పాల్గొని సందేశాలు ఇచ్చారు.అనంతరం సీనియర్ పెన్షనర్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖమ్మం మాక్సి విజన్ వారి చే కంటి పరీక్షలు నిర్వహించ బడినవి.

# ధాన్యం బోనస్ రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలి

## -రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి




**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా -వినతి

వైరా:- రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల ధాన్యం క్వింటాళ్ల కు ఇచ్చే రూ 500 బోనస్ రైతులు బ్యాంకు ఎకౌంటు కు వెంటనే జమ చేయాలని, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు, తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం బోనస్ వైరా మండలం లో గత 45 రోజులు నుంచి రైతులు ఎకౌంటు లకు జమచేయడం లేదని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో ఖరీఫ్ సీజన్లో వరి అలస్యం కావడం వల్ల వరి కోతలు డిసెంబర్ రెండవ వారం నుంచి ప్రారంభం అయి ఇప్పటి కి కొనసాగుతున్నాయి అని మొదటి రెండు, మూడు రోజులు ధాన్యం విక్రయం చేసిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రైతుల ఎకౌంటు లో జమ చేసింది అన్నారు.తర్వాత నుంచి బోనస్ డబ్బులు జమ చేయడం లేదన్నారు, పెండింగ్ లో ఉన్న బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కోసం వందలాది మంది రైతులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉండి అట్టి డబ్బు బ్యాంకు లకు చెల్లించిన రైతులు రుణమాఫీ కాక, ప్రైవేట్ అప్పులు భారం పెరిగిపోతోంది అన్నారు.బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,పైడిపల్లి సాంబశివరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,సంక్రాంతి పురుషోత్తం,హరి వెంకటేశ్వరరావు, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, తోట నాగేశ్వరరావు, కామినేని రవి, నల్లమల కోటేశ్వరరావు, చింత నిప్పు చంద్రరావు, గాలి శివ, అమరనేని వెంకటేశ్వరరావు, మచ్చా కృష్ణ మూర్తి,గొల్లపూడి ప్రకాశరావు, రుద్రాక్షల నరసింహాచారి,మాడపాటి, వెంకట్, మాడపాటి రాజేష్,వెల్పుల రాములు, గుమ్మా నరిసింహరావు, పాసంగులపాటి చలపతిరావు,గట్టమ్మ,సోసైటి డైరెక్టర్లు, సంక్రాంతి నర్సయ్య, బాణాల కృష్ణమాచారి, బెజవాడ వీరభద్రం, ఏలూరి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసి సంబరాలు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలోని రింగ్ సెంటర్ యందు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) జన్మదినోత్సవాన్ని కేక్ కట్ బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, మాధురి మధు, అమరవరపు కృష్ణారావు, నడ్డి ఆనందరావు ,అద్దంకి అనిల్, చాంద్ పాషా, సూరిబాబు, గాదె సురేష్, యాస రాంబాబు, యాకుబ్ పాషా, మిద్దె శ్రీను,దావూద్, శివ,పెద్దిరెడ్డి పురుషోత్తం,సుంకర వాసు,ఆళ్ల నరేష్ ,రామిశెట్టి కృష్ణ ,తోకల సురేష్ గొట్టిపల్ల రంగారావు. తూత జగన్మోహన్రావు.,వి.బాబు,.బాబు, రామిశెట్టి కృష్ణ, వినుకొండ వెంకటేశ్వరరావు, తదితరులున్నారు.

# ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

## -చేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భద్రాచలానికి చెందిన సరిత అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ.36,000 చెక్కు మంజూరు కాగా.. శుక్రవారం ఖమ్మం లోని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్.. లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరంలా మారిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే చెక్కులు మంజూరు చేస్తూ.. పేదలకు ఆరోగ్య భరోసా అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నవదుర్గ అమ్మవారికి కిరీటాలు బహుకరణ

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



స్థానిక బోనకల్ లోని శ్రీ శ్రీనివాస ప్లైవుడ్ యజమాని నిమ్మల రాజశేఖర్, సుజాత దంపతులు శుక్రవారం సాయి నగర్ లోని నవదుర్గ దుర్గ మాత అమ్మవారి ఆలయంలో రూ. 20, 000 లు విలువచేసే కిరీటాలను బహుకరించారు. ఈ కిరీటాలను ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గామాత అమ్మవారికి అలంకరించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వేమా లలిత, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు న్యాయం జరగాలని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కి వినతిపత్రం

## -అందజేసిన అఖిలపక్ష నాయకులు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో.భాగంగా తిరుమలాయపాలెం లో, మండల కేంద్రంలో & మండలం లో ది. 21-01-2025 నుండి 23-01-2025 వరకు జరిగిన గ్రామ సభలలో, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న , వారి పేర్లు, గ్రామ సభలు జరిపినప్పుడు. అర్హత ఉన్న వారి పేర్లు కొందరివి వచ్చి, మరియు అర్హత లేని వారి పేర్లు. కొందరివి వచ్చినవి, దీంతో గ్రామ సభలలో పాల్గొన్న అధికారులను డేటా ఎలా తయారు చేశారు, మా పేర్లు ఎందుకు రాలేదు అని ప్రజలు అడిగే ప్రశ్నలకు. అధికారుల నుండి సమాధానాలు రాలేదు, దీంతో గ్రామ సభలలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి, మళ్లీ ఇళ్ల స్థలాలు కావాలనుకునే వారి నుండి దరఖాస్తులు స్వీకరించబడ్డాయి, ఇప్పటికైనా అధికారులు, అర్హుల జాబితాను,తయారు చేసేటప్పుడు,ప్రభుత్వం నిజమైన లబ్ధిదారుడు కు సంక్షేమ ఫలం అందుతుంది, ఎవరు అధైర్య పడవద్దు అని ఏ మాటలు చెప్పినారో, అలాగే దీనిలో రాజకీయ జోక్యం గాని, అధికారుల జోక్యంగాని లేకుండా, ఎన్నో సంవత్సరాలుగా నిరుపేదలు ఆశతో ఎదురుచూస్తున్న ప్రజల మౌలిక అవసరమైన,ఇండ్ల ఎంపిక లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో నిరుపేద లకు న్యాయం జరగాలని,మండల ప్రజలు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతు భరోసా భూముల సర్వే చేసిన తహసిల్దార్ పీవీ రామకృష్ణ





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తుందని తిరుమలాయపాలెం తాసిల్దార్ పి వి రామకృష్ణ తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని మహందాపురం జల్లేపల్లి జోగులపాడు ఆయా గ్రామాల్లో రైతులకు చెందిన పంటలు వేయని బీడు గుట్టలుగా ఉన్న ప్రాంతాల భూములను పరిశీలించారు. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది.

ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో డబ్బు జమచేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది. వ్యవసాయ భూములను గుర్తించేందుకు రెవెన్యూ, వ్యవసాయాధికారులతో కూడిన బృందాలు సర్వే నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సర్వేలో సాగుకు యోగ్యంగా లేని భూములు, గృహాలు నిర్మించుకున్న భూములు, లే అవుట్లుగా మారిన భూములు, కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములను గుర్తిస్తారు. వాటిని రైతు భరోసా సాయాన్ని పొందే జాబితా నుంచి తొలగించనున్నట్లు తహసిల్దార్ పీవీ రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి ఆయా గ్రామాల ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టం -2009 ని వినియోగించుకోండి

## -మీ జీవిత లక్ష్యాన్ని చేరుకోండి.

## - హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం.






**వైరా టౌన్(సూర్యన్యూస్):-**
వైరా మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలనందు బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆదూరి మణి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు లో విద్యార్థినీలకు, టీచర్లకు మానవ హక్కులు- చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ మా పనులు మేము చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా పనిచేస్తూ , ఆశా కార్యకర్తలకు డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు, అంగన్వాడీ లకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ఈ సదస్సు లో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ వినియోగదారుల హక్కు చట్టం, పోక్సో చట్టం, పోలీస్ చట్టం, బాల్య వివాహాలు మొదలగు చట్టాలను వివరించారు.విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్యాడ్ టచ్, గుడ్ టచ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ వైరా మండల అధ్యక్షురాలు బుడిగె సునీత లు పలు చట్టాలను వివరించారు .ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్.మల్లేశ్వరి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థల నూతన భవనం ప్రారంభం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నగరం లోని ఇల్లందు క్రాస్ రోడ్ హెచ్.పి పెట్రోల్ బంకు వెనుక, క్యాంప్ ఆఫీ స్ రోడ్ నందు గల నూతన భవనం ప్రారంభమయ్యింది. నారాయణ విద్యాసంస్థలు,రాబోయే విద్యా సంవత్సరం నుంచి నారాయణ జూనియర్ కాలేజ్ నూతన భవనంలో ప్రారంభించబోతున్నట్లు విద్యాసంస్థల అధినేత పేర్కొన్నారు. శుక్రవారం రోజున నూతన భవనం గణపతి పూజ హోమంతో ప్రారంభించబడింది. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ప్రత్యేక ఏసీ క్యాంపస్ ప్రత్యేకమైన కోర్సులతో ఖమ్మంలోని విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులోకి రానుంది అని తెలియజేయుటకు సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు అకాడమిక్ డీన్ ఎన్ లక్ష్మయ్య చౌదరి ప్రిన్సిపల్ జి ఆర్ బి చారి, తెలంగాణ జనరల్ మేనేజర్, ఇతర బ్రాంచ్ డీన్, ఏ .జీ.ఎం కళాశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో బోనకల్ మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## - లబ్ధిదారులకు రూ. 3.50 లక్షలకు చెక్కులు అందజేసిన టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, యాస



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్ల లో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందు కు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి గారి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. బోనకల్ మండలానికి చెందిన పది మందికి మొత్తం%శీ% రూ. 3.50 లక్షల చెక్కులు మంజూరు కాగా.. టెలికాం అడ్వైజరీ కమిటీ (టీపీసీ) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, యాస వెంకటేశ్వరరావు లు శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరిక పల్లి శ్రీనివాస రావు, మొగిలిచర్ల సైదులు, మండదపు నాగేశ్వరరావు, కాంపాటి రమేష్, కన్నేటి సురేష్, తుళ్లూరి లక్ష్మీనరసయ్య, కొణిజర్ల మండల నాయకులు గడల నరేంద్ర నాయుడు, గాలి పాప, ఊటుకూరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖరశర్మ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఫిబ్రవరిలో నిర్వహిస్తున్న ప్రతిభాపాటవ పరీక్షను ఎస్ఎస్ సి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యా శాఖాధివాది సోమశేఖరశర్మ కోరారు.శుక్రవారం సాయంత్రం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో 10 తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్ష 2025 పోస్టర్ ను విద్యా శాఖాధికారి ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఫిబ్రవరి 11న మండల స్థాయి టెస్ట్, ఫిబ్రవరి 16 న జిల్లా సైన్సు మ్యూజియంతం జిల్లా స్థాయి టెస్ట్ నిర్వహిస్తారని విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సహరించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, ఏ .ఎం. ఓ కే.రవికుమార్, ఈ .ఎం. ఓ వై. రాజశేఖర్, డి.సి.ఈ బి.కార్యదర్శి ఎం. నారాయణ, పర్యవేక్షకులు చాపా శ్రీనివాసరావు, ఎస్ .జీ.పి. ఏ.టి. ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డికి నివాళులర్పించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంకు చెందినసీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నెకల్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు గింజల లక్ష్మారెడ్డి అనారోగ్య కారణంగా స్వర్గస్తులైన%శీ%దున తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కామేపల్లి మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డిపాల్గొని లక్ష్మారెడ్డి పార్థవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారితోపాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ నెంబర్లు పొన్నకల్ గ్రామ నాయకులు కామేపల్లి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషిగా సమాజ శ్రేయోభిలాషిగా జనహితాన్ని కోరుకునే నాయకుడు వద్దిరాజు రవిచంద్ర

## -ఘనంగా ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు వేడుకలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
రాజ్యసభ సభ్యులు పెద్దలు వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజును పురస్కరించుకుని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం వారి స్వగృహంలో జన్మదిన వేడుకలకు హాజరై జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భాషబోయిన వీరన్నరాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అనుచరులు, అభిమానుల కోలాహలం, టపాకాయల మోత,నినాదాల మధ్య ఘనంగా మొదల య్యాయి. ఎంపీ రవిచంద్ర నివాసం బంధుమిత్రులు,ఆప్తులు, సన్నిహితులు, అభిమానగణంతో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. తమ అభిమాన నాయకుడు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమలయపాలెం



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఆయన వెంట మేకలతండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు శ్రీను. బోడ మగీ లాల్ నాయక్ మరియు ఆయన అభిమానులు ఉన్నారు "హ్యాపీ బర్త్ డే టు వద్ది రాజు రవన్న", "జిందాబాద్ జిందా బాద్ రవన్న జిందాబాద్","లాంగ్ లివ్ లాంగ్ లివ్ రవిచంద్రన్న లాంగ్ లివ్", రవన్న నాయకత్వం వర్ధిల్లాలి వర్ధిల్లాలి" అంటూ యువత యువత పెద్ద పెట్టున నినాదాలలు చేశారు.

# చెరువుమాదారంలో సోలార్ మోడల్ విలేజ్

## -టీజీఎన్పీడీసీఎల్ సీ.ఈ. కె.తిరుమలరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
నార్తరన్ పవర్ ఇండ్రస్టీస్ పరిధిలో ఉచితంగా సోలార్ ద్వారా విద్యుత్ ను అందించే ఏర్పాట్లు చేసినట్లు సంస్థ సీఈ. కె.తిరమలరావు తెలిపారు. సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం లో శుక్రవారం ఇంటింటా సర్వే నిర్వహించారు.ఈ సర్వే ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నార్తరన్ పరిధిలో 42 పైలట్ గ్రామాలను తొలి విడతలో ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.ఆ గ్రామాలలో గృహ వినియోగం, వ్యవసాయ సర్వీస్ల కు ఉచితంగా సోలార్ ప్లాంట్లు ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పూర్తి వ్యయంతో ఉచితంగా సోలార్ విద్యుత్ ను అందించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రామంలో ప్రతీ ఇళ్లు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ బోర్లు కు ఉచితంగా సోలార్ విద్యుత్ ను అందించేందుకు సర్వే చేపట్టినట్టు తెలిపారు. సోలార్ మోడల్ విలేజ్లుగా మొత్తం 42 గ్రామాలలో ఎంపిక చేసి శరవేగంగా సర్వేను చేపట్టినట్టు తెలిపారు.



అదేవిధంగా రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ను ( 22 గ్రామాలు) సోలార్ మోడల్ మండలంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యుత్తును వినియోగించుకోవడంతోపాటు మిగిలిన విద్యుత్ ను గ్రేడ్ కు అనుసంధానించి ప్రతి యూనిట్కు ఐదు రూపాయలను చెల్లిస్తామని అన్నారు.దీని ద్వారా రైతులు గృహ వినియోగదారులు ఆదాయం కూడా పొందవచ్చునని పేర్కొన్నారు. ప్లాంట్లు మీటర్ తో సహా అన్ని ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఎస్. ఈ.సురేందర్,డి ఈ ఈ చింతమళ్ల నాగేశ్వరరావు, కూసుమంచి ఏడిఏ కోక్యా నాయక్,నేలకొండపల్లి ఏఈ కె రామారావు, విద్యుత్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీబీఫ్ సేవలు అమూల్యం

## -ఎస్సి డి.డి కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



నిరుపేద బడుగు బలహీన వర్గాల జీవన పోష కోసం చేగువేరా భూపతి ఫౌండేషన్ సంస్థ నిస్వార్థంగా పనిచేస్తుందని వారి సేవలు అమూల్యమని ఖమ్మం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ అన్నారు స్థానిక రాపర్తి నగర్ లోని శుక్రవారం నాడు ఆయన చేగువేర ఫౌండేషన్ సిబిఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 సంవత్సరం నుండి చేగువేర భూపతి ఫౌండేషన్ చేసిన సేవలను కొనియాడినారు ఇప్పటివరకు ఈ సంస్థ 650 కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని వారి ఆకలి మంటలను తీర్చడం అమోఘమని మునుముందు ఈ సంస్థ మహా వృక్షాల విస్తరించి పేదలకు మరింత ఆదుకోవాలని అందువల్ల తనకు సహాయం సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని హామీ ఇచ్చారు తదనంతరము ఈ సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ జి చంద్రశేఖర్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా ఏమి ఆశించకుండా నిస్వార్థంగా ప్రేమించడమే చేగువేరా భూపతి ఫౌండేషన్ ఉద్దేశమని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గంటా భీమయ్య ఆర్ఎంపీల వీరభద్రం మాచర్ల కొండలరావు పడిశాల వెంకన్న కొండ సందీప్ గంటా కృష్ణ గొట్టిపర్తి శీను రాధిక లతా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్వీస్ సొసైటీ సేవలు జిల్లా అంతటా వ్యాప్తి చెందేలా కృషి

## -సొసైటీ నూతన పాలకవర్గం ప్రమాణాస్వీకారం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సేవలు జిల్లా అంతటా వ్యాప్తి చెందేలా కృషి చేస్తానని సొసైటీ చైర్మన్ ఏటుకూరి వెంకటరామరావు అన్నారు.మండల కేంద్రం లోని వాసవి భవన్ లో శుక్రవారం నూతన పాలకవర్గం ప్రమాణా స్వీకారం చేశారు. అధ్యక్షుడు గా ఏటుకూరి వెంకటరామారావు, ఉపాధ్యా క్షుడు గా తెల్లగొర్ల లింగస్వామి,కార్యదర్శి గా జీ.వీ.గుప్తా,కోశాధికారి గా దండా రవీంద్రబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటి ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సొసైటీ సేవలు మారుమూల గ్రామాలలో కూడ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు.ప్రాధమిక -వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ లో గూడవల్లి రాంబ్రహ్మం. అనంతు కాశయ్య.జిల్లా పశుగణాభివృది సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట. నాగేశ్వరరావు,సొసైటీ సభ్యులు రఘుపతిరావు,ఎలమద్ది లెనిన్,వెల్లంపల్లి శ్రీనివాసరావు,గంజికుంట్ల వెంకన్న, షేక్ ఖాసిం సాబ్, ఓరుగంటి నారాయణరావు, కొత్త రమేష్,డి లక్ష్మణరావు, దుర్గారావు,మీసా ముత్తయ్య,కట్టెకోల సుధాకర్,ఏటుకూరి రామారావు,కె.వి.రెడ్డి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అండగా ప్రజా ప్రభుత్వం

## - మండల కాంగ్రెస్ నాయకులు, సెంట్రల్ టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని సెంట్రల్ టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు ఉమ్మనేని కృష్ణ అన్నారు. మండలంలోని బోనకల్, చిన్నబీరవల్లి, గోవిందాపురం ఎల్, తూటీకుంట్ల, ఆళ్ళపాడు, చొప్పకట్లపాలెం గ్రామాలకు చెందిన వారు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.2 లక్షల 94 వేలను బాధిత కుటుంబాలకు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని అన్నారు. ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు వెంకట నరసయ్య, కన్నీటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల, పాలేరులో అవుట్ సోర్సింగ్ నియామకాల తాత్కాలిక మెరిట్ జాబితా పై అభ్యంతరాల స్వీకరణ...

## -నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
డిసెంబర్ నెలలో 7 వ తారీఖు నుండి 14వ తారీఖు మధ్య కాలంలో గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, పాలేరు లో అవుట్ సోర్సింగ్ ఆధారంగా వివిధ కేటగిరీల పోస్ట్ల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానించినట్లు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి దరఖాస్తులను పరిశీలించి తాత్కాలిక మెరిట్ జాబితాను సిద్ధం చేసి ఖమ్మం జిల్లా వెబ్సైట్ https://www. khammam.telangana.gov.inలో ప్రదర్శించినట్లు ఆమె తెలిపారు. ఇట్టి మెరిట్ జాబితా పై దరఖాస్తుదారులు తమ అభ్యంతరాలు ఏవైనా ఉంటే ఈ నెల 25 నుండి 28 లోపు పత్రాలతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఖమ్మంలో సమర్పించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హాస్టల్లో బస చేసిన ఏఎస్ సిడి ఒ

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో ఎ ఎస్ సి డి ఓ కొత్త.వెంకటేశ్వరావు శుక్రవారం రాత్రి బస చేశారు.మండలంలోని తనికెళ్ళ బాలుర వసతి గృహన్ని మధిర సహాయ షెడ్యూల్ కులాల అధికారి హాస్టల్ సందర్శించి పరిసర ప్రాంతలను,హాస్టల్ లో వున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు.కొంత సేపు విద్యార్థులతో ముచ్చటించిన తను ప్రభుత్వం అందించే నాట్ బుక్స్,4జతల బట్టలు ,బెడ్ షీట్స్, షట్టర్స్,కార్పెట్,స్పోర్ట్స్ కి సంబంధించిన డ్రస్ లు అందించార లేదా,వార్డెన్ సార్ ఎలా చూసుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అంతేకాక కొత్తగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా లేదా తెలుసుకొని విద్యాబోధన గురించి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తుందని సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యం చేరుకొని మంచిపేరు తెచ్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వెంకటేశ్వరావు హాస్టల్ లో విద్యార్థుల మధ్య రాత్రి బస చేశారు.ఆయన్ వెంట వార్డెన్ కే.శరత్ బాబు,ట్యూటర్స్ సిబ్బంది ఉన్నారు.

# ఉన్నవారికే అన్నీ..అర్హులకు మొండిచెయ్యి





## లిస్టులు లోపభూయిష్టం

## రసాభాసగా గ్రామసభలు

## ప్రజాపాలనపై విమర్శల వెల్లువ

## అధికారుల తీరుపై పేదల మండిపాటు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) :** ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదల బతుకుల్లో సంతోషం మాత్రం దివిటీ వేసి వెతికినా కానరావడం లేదు.ప్రభుత్వం పేదల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు వారికి కాకుండా అన్నీ ఉన్న బడాబాబులకే అందుతున్నాయి.పేదల సంక్షేమం కోసమే పని చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇందుకు మినహాయింపు కాదని ప్రస్తుతం జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలు చూస్తుంటే తేటతెల్లమవుతుంది.కాంగ్రెస్ పార్టీ హాయంలో అయినా ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎదురు చూసిన నిరుపేదలకు నిరుత్సాహమే మిగిలింది....ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించింది. అయితే ఈ సర్వే కులగణన సర్వే అంటూ మొదట ప్రచారం నిర్వహించారు....కట్ చేస్తే చర్ల మండలంలో ఆ సర్వే ఆధారంగానే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసాకు అంటూ పలువురిని ఎంపిక చేసి వారినే లబ్ధిదారులంటూ ప్రకటించడంతో పల్లెల్లో ప్రస్తుతం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.మండలంలో ఉన్న 26 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి అర్హుల పేర్లంటూ అధికారులు లిస్ట్ లు చదవడంతో అసలైన లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిరుపేదలను ఎంపిక చెయ్యకుండా అసలైన వారికి అన్యాయం చేశారంటూ మండిపడుతున్నారు.ప్రజాపాలన గ్రామసభల్లో సంబంధిత అధికారులు ప్రకటిస్తున్న అర్హుల జాబితా లోపభూయిష్టంగా ఉందని కార్లు,ఇళ్ళు,పొలాలు అన్నీ ఉన్నవారినే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.గ్రామసభల్లో అధికారులు తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాను చదువుతుంటే అక్కడికి వచ్చిన ప్రజలకు దిమ్మతిరిగినంత పనవుతుందని, వడ్డీ వ్యాపారులు, ఆర్థికంగా స్థితిమంతుల పేర్లు జాబితాలో ప్రకటిస్తుండడంతో అర్హులైన పేదలు విస్తుపోతున్నారు.కొన్ని గ్రామపంచాయతీలలో ఒకే ఇంటిలో కుటుంబ సభ్యులు ఇద్దరు ముగ్గురికి ఇందిరమ్మ గృహాలు రావడం కొన్ని కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ఇల్లు రాకపోవడంతో జాబితాలు పలు అనుమానాలకు దారితీస్తూ పలు గ్రామసభల్లో గొడవలు ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై అనర్హులకు సంక్షేమ పథకాలు అట్టపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.సర్వే చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులపై ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది.సర్వే జాబితాలో తమకు అనుకూలంగా ఉన్నవారిని చేర్చేందుకు మాజీ ప్రజాప్రతినిధులతో పాటుగా పలువురు అధికార పార్టీ నాయకులు చక్రం తిప్పినట్టుగా వినికిడి.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపి అవకతవకలను తొలగించి అసలు సిసలైన పేదలకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అర్హులైన వారందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డి తాతారావు



గ్రామసభల్లో అధికారులు ప్రకటించిన అర్హుల జాబితా తప్పుల తడకగా ఉన్నది.నిరుపేదలను గాలికొదిలి అన్నీ ఉన్నవారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయడంలో అధికార పార్టీ నాయకుల హస్తం ఉన్నది.అధికార పార్టీ వారికి అనుకూలంగా ఉన్నవారినే అధికారులు లబ్ధిదారులుగా ఎంపిక చేసారు.రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు చేరాలి.ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని సక్రమంగా అమలు చేయకుండా పథకాల దరఖాస్తుల పేరుతో ప్రజలను మభ్య పెడుతుంది.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

### ప్రభుత్వ పథకాలు పేదలకా? పెద్దలకా ?

### సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు



రెక్కాడితే డొక్కాడని నిరుపేదలకు అందవలసిన సంక్షేమ పథకాలు పక్కదారి పడుతున్నాయి. ఆర్థిక స్థితిగతులు బాగున్న వారికే ప్రభుత్వం ప్రకటించిన ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు అందుతున్నాయి. మండల వ్యాప్తంగా దారిద్య రేఖకు ఎగువన ఉన్న వారికి తెల్ల రేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికార పార్టీ నాయకులు మండల స్థాయి అధికారులతో కుమ్మక్కై ప్రయత్నిస్తున్నారు. పారదర్శకంగా అర్హుల జాబితాను తయారుచేసి ప్రభుత్వ పథకాలను వారికి ఇవ్వాలి.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## భద్రాచలం ఐ టి డి ఏ పిఓ బీ. రాహుల్

## ప్రశాంతంగా ముగిసిన గ్రామసభలు

## దరఖాస్తుల వెల్లువ



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారులు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని భద్రాచలం ఐటిడిఏ పీఓ బి. రాహుల్ అన్నారు. మండలంలోని సారపాక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళ న చెందవద్దని, అధికారులు దృష్టికి సమస్యలు తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తారని ఆయన అన్నారు.బూర్గంపాడు మండలంలో శుక్రవారం జరిగిన గ్రామసభలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని సారపాక,రెడ్డిపాలెం, బూర్గంపాడు ప్రాంతాలలో గ్రామసభలు జరిగాయి. గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసాల కోసం పెద్ద ఎత్తున లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. బూర్గంపాడు, రెడ్డిపాలెం, సారపాక గ్రామ సభల్లో అర్హత పొందిన లబ్ధిదారుల లిస్టును ప్రకటించారు. అదేవిధంగా ఇంకా అర్హత ఉన్నావారు కూడా సైతం దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. బూర్గంపాడు గ్రామసభలో బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్, సా రపాక గ్రామసభలో ఎంపీడీవో జమలా రెడ్డి, రెడ్డి పాలెంలో వ్యవసాయ అధికారి శంకర్ ఆధ్వర్యం లో గ్రామసభలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాడ్జీలు ధరించిన కార్మికులు



**కొత్తగూడెం టౌన్ సూర్య (మేజర్ న్యూస్)–** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం డిపోలోని కార్మికులు ఆర్టీసీ సంస్థ మనుగడకు పలు డిమాండ్ల పరిష్కారం కోరుతూ శుక్రవారం బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ హైర్ పద్ధతిలో ఆర్టీసీకి ఎలక్ట్రిక్ బస్సులను ఇచ్చే విధానాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఇచ్చే సబ్సిడీ ఇన్సెంటివ్ లను ఆర్టీసీలకు ఇవ్వాలని, బస్సులు కొనుగోలు చేయడానికి ఆర్థిక సాయం అందించాలని, ప్రజల అవసరాలకు తగినన్ని బస్సులు అందుబాటులోకి తేవాలని కోరారు. హరితహారం, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం క్రింద ఆర్టీసీ బస్సులకు నిధులు మంజూరు, ఎం వి యాక్ట్ 2019 లో సవరణలు చేయాలని కోరారు. ప్రధానమైన తమ డిమాండ్లతో ఈ నెల 24, 25 తేదీల్లో కార్మికులు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని ఇచ్చిన పిలుపు లో భాగంగా కార్మికులందరూ కూడా దీన్ని స్వాగతిస్తూ బ్యాడ్జీలు ధరించి డ్యూటీలకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. విద్యుత్ బస్సులు కార్పొరేట్లకు ఇవ్వటం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీ బలహీనపడే ప్రమాదం ఉందన్నారు. ఆర్టీసీ ప్రభుత్వ రంగ సంస్థలో ఉండటం వలన ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రత్యక్షంగా మనం చూడవచ్చుని, ఇలాంటి కార్యక్రమాలకి ప్రజలు ప్రత్యక్షంగానూ పరోక్షంగాను వారి మద్దతు తెలియజేసి ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు బి.ఎన్.రావు, ఎస్ కే రఫీ, జి ఎస్ రెడ్డి, పర్వీన్, రామకృష్ణ, సైదులు, బి ఎన్ కుమార్, ప్రసాద్, కేఎం రావు, కరుణ, శైలజ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు.. ఎమ్మెల్యే కోరం కనకయ్య

### ప్రజల్లో విశ్వాసం కోల్పోయి మతి భ్రమించి బీఆర్ఎస్ చిల్లర చేష్టలు

### అభివృద్ధి పథకాలను అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచల నిర్ణయాత్మకథలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐదున్నర లక్షల మంది నిరుపేదలకు మొదటి దఫాలో ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రావణ కాష్టంలా మారిందని, ప్రజాపాలన గాలికి వదిలి అక్రమార్జనే ధ్యేయంగా బీ.ఆర్.ఎస్ నేతల పాలన సాగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే, జీర్ణించుకోలేని బీ.ఆర్.ఎస్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల చిల్లర మల్లర ఘర్షణలు చేస్తూ, తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, పేదలకు అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం మండల తహశీల్దార్ నాగ భవానితో కలిసి మండల వ్యాప్తంగా 131 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇస్లావత్ రెడ్యా నాయక్, మూడ్ సంజయ్, తౌడోజు చిన్న భిక్షుమయ్య, గణేష్, మాజీ సర్పంచ్ బోడ సరిత. సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ తాటి పాముల సురేష్, బోడు సబ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్,మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, జిల్లా మహిళా నాయకురాలు బండ్ల రజినీ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవ లిమిటెడ్ సామాజిక బాధ్యతలో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలో గల నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించారు. మండల పరిధిలోని తడికలపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు ప్రహరిగోడ, వాష్ రూమ్స్ నిర్మించారు. వాటిని శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. జనరల్ మేనేజర్ సిఎస్ఆర్ఎం జిఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు.ముఖ్య అతిథి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి డీజీఎం శ్రీహరి రెడ్డి, ఎన్ ప్రసాద్, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, ఎన్. శ్రీనివాసరావు సివిల్ ఇంజనీర్, అశోక్,కృష్ణారావు, ప్రభుత్వ అధికారుల, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్‌ను సన్మానించిన జక్కపల్లి ప్రసాద్



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్‌ను లక్ష్మీదేవిపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కపల్లి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మరింతగా బలోపేతం అవుతుందని, రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో యువత కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ అధ్యక్షుడిగా చిర్నేని వెంకయ్య



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిస్వార్థ సేవకుడు మానవత వాది బడుగు బలహీన దళిత వర్గాల ఫైర్ బ్రాండ్ నాయకుడు నాయకుడు చిర్నేని వెంకయ్యను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షుడు చేతుకూరి ప్రసాద్ కార్యదర్శి జుంజునూరి సురేష్, ఉప కార్యదర్శి కనపర్తి ధర్మారావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమం తదనంతరం గ్రామ అధ్యక్షుడు చిర్నేని వెంకయ్య స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షుడు చిర్నేని వెంకయ్యను, ఉపాధ్యక్షుడు చేతుకూరి ప్రసాద్ ని కార్యదర్శి జుంజునూరి సురేష్ ని సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీకి నాకు సుమారు 30, 40 సంవత్సరాలు అనుబంధం ఉంది నేను ఏనాడు ఏ పదవి కావాలని కోరుకోలేదు కానీ ఈరోజు నన్ను గ్రామ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అధ్యక్షుడు చిర్నేని వెంకయ్య ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎండి ఇబ్రహీం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య శుక్రవారం నాడు కొత్తగూడెం పట్టణంలోని మైనార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలిండియా పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం పాల్గొన్నారు. అనంతరం ఇబ్రహీం ఇల్లందు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను వీరయ్య కు వివరించారు.

## అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు మంజూరు చెయ్యాలి

### జాబితాలో లోపాలను సవరించాలని:సిపిఎంఎల్ మాస్ లైన్ డిమాండ్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – అర్హులైన పేదలను ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు,మండల కార్యదర్శి బానోతు ధర్మ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పథకాలు అమలుకై గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని గ్రామసభలను నిర్వహించారని, గ్రామ సభలో ప్రజలను గందరగోళానికి గురి చేస్తూ లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. దరఖాస్తులను అధికారులు ఇంటింటి సర్వే చేసిన వివరాలను పొందుపరచడంలో అధికారులు విఫలం చెందారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర అనంతరం ఇచ్చిన హామీలు అమలు చేయడంలోనత్తనడక ధోరణి అవలంబిస్తుందన్నారు. వ్యవసాయ కూలీలకు జీవన భృతి లో వ్యవసాయ భూమి లేని ఉపాధి పనిలో 20 రోజులు పని చేసిన వారికే ఇస్తామన్న నిబంధనను తొలగించి భూమిలేని నిరుపేదలకు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న పేదలకు రేషన్ కార్డులు రాలేదని,రేషన్ కార్డులు రాని వారికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రజలు గందరగోళానికి గురవ్వయ్యారని,గ్రామ సభలో ఎంపికైన వారితోపాటు ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీలు అమలు విషయంలో నిర్లక్ష్య ధోరణి విడనాడి ఇచ్చిన గ్యారెంటీలను త్వరితగతిన అమలు చేయాలని గోపాల్ రావు, ధర్మ కోరారు. ఈ కార్యక్రమంలో కంగాల వెంకటమ్మ, సమందల మధు, కంగాల రంజిత్, శీను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల జాబితా సిద్ధం చెయ్యడంలో ప్రభుత్వం విఫలం

### గందరగోళంగా ప్రభుత్వ పథకాల అర్హుల జాబితా

### పేదలకు న్యాయం చెయ్యాలని చిలుకూరి రమేష్ డిమాండ్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల కొరకు లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఆరోపించారు. శుక్రవారం చిలుకూరి రమేష్ నివాసంలో బిజెపి మండల నాయకులతో సమావేశమయ్యారు.రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇండ్లు లేక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారని,మండల కేంద్రమైన జూలూరుపాడులో ప్రజలు అధిక సంఖ్యలో అద్దె ఇండ్లలో ఉంటున్నారని తెలిపారు. రెండు,మూడు కుటుంబాలు ఒకే ఇంటిలో నివసిస్తున్నారని అన్నారు.అధికారులు నిర్వహించిన సర్వేలో ఇంటి స్థలం ఉండి అద్దెకు స్లాబ్ ఉన్న ఇంట్లో ఉన్న వారికి అర్హత లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు.మండల పరిధిలో వివిధ గ్రామాల్లో వ్యవసాయ కూలీలు వందల సంఖ్యలో ఉంటే గ్రామానికి పదుల సంఖ్యలో కూలీలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ 12 వేలు ఇస్తామనడం అధికారుల తీరుకు నిదర్శనమన్నారు. రేషన్ కార్డులు అర్హత ఉన్న కుటుంబాలను గుర్తించ కుండా కొంత మందినే ఎంపిక చేసారని, అధికారులు సిద్ధం చేసిన లబ్ధిదారుల జాబితా గందర గోళంగా ఉందన్నారు. కాంగ్రెస్ రైతులకు ఖరీఫ్ లో ఇవ్వవలసిన రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా తాత్సరం చేసి రైతులను ప్రభుత్వం మోసం చేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడానికి నిధులు ఇస్తామని పలుమార్లు విన్నవించినా నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయన్నారు.ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికి ఇండ్లు మంజూరు చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, జిల్లా నాయకులు తెల్లం నరసింహారావు, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, వందనపు సుబ్బు పాల్గొన్నారు.

## 25 వ వార్డులో ఇందిరమ్మ వార్డు సభ విజయవంతం



కొత్తగూడెం అర్బన్ ,సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు లో జరిగిన వార్డు సభ విజయవంతంగా ముగిసింది. సభలోఅర్హులైన జాబితా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు జాబితా వార్డ్ స్పెషల్ ఆఫీసర్ జాబితాను చదివి ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ శహెరా బేగం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ అర్హులైన పేదలందరికీ న్యాయం చేసే దిశగా అడుగులేస్తుందన్నారు. రైతు భరోసా, భూమిలేని కాయ కష్టం చేసేనిరుపేదలకు సంవత్సరానికి రూ 12 వేలు, అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం, ఉగాది తర్వాత అర్హులైన వితంతు వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు , ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకదాని వెంట ఒకటి అమలు చేయటం జరుగుతుందని చెప్పారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం అను నిత్యం శ్రమిస్తున్న స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వంతో మాట్లాడి సింగరేణి రిటైర్డ్ కార్మికులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని ఒప్పించి మంజూరు చేయించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను అధికారులు ప్రజల వద్ద నుండి స్వీకరించారు.ఈ వార్డు సభలో మాజీ కౌన్సిలర్ యుసుఫ్, వార్డు ప్రత్యేక అధికారి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ ,రెవిన్యూ సిబ్బంది వార్డు పెద్దలు, వార్డు ప్రజలు, మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గ్రామ సభలో అధికారులను నిర్బంధించిన గ్రామస్తులు

**గ్రామసభ ప్రారంభించక ముందే వెళ్లిపోయిన ఎమ్మెల్యే**

**మూడు ఆఫ్టేర్లు ఉన్నవారికె ఇందిరమ్మ ఇల్లు**

**ఆగ్రహించిన గ్రామస్తులు అడ్డుకున్న పోలీసులు**

**అంగవైకల్యం ఉన్నవారికి కూడా రాని ఇందిరమ్మ ఇల్లు**

**ఇది మాటల తూటాల ప్రభుత్వం అని విమర్శిస్తున్న గ్రామస్తులు**

**ఆవేశంతో రగిలిపోయిన మహిళలు**

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** టేకులపల్లి మండల కేంద్రంలోని టేకులపల్లి గ్రామపంచాయతీ గ్రామ సభలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది మహిళల ఆవేశం ముందు అధికార యంత్రాంగం తట్టుకోలేక వారికి వారే గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు ఎంపికలో మూడు ఆఫ్టేర్లు కలిగిన వారికే ఇల్లులు రావడంతో గ్రామస్తుల అగ్రహాన్ని తట్టుకోలేక పోయిన అధికార యంత్రాంగం. గ్రామ సభ ప్రారంభం కాకముందే ఎమ్మెల్యే వెళ్ళిపోవడం జరిగింది. టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు పేద ప్రజలకు మేలు చేకూరుతుందని సదుద్దేశంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే నిరాశే ఎదురవుతుందని శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలోని టేకులపల్లి గ్రామపంచాయతీ గ్రామసభలో స్పష్టంగా అర్థమవుతుంది. మహిళల అగ్రహావేశాలకు గ్రామసభ దద్దరిల్లిపోయింది పూర్తిగా ఇందిరమ్మ ఇల్లులు అర్హత కలిగిన ఒకరికి కూడా రాకపోవడంతో ఇందిరమ్మ ఇల్లులు మూడు అఫ్డేర్లు కలిగిన వారి పేర్లు రావడంతో ఒక్కసారిగా గ్రామస్తులు మహిళలు అధికార యంత్రాంగంపై తిరగబడడంతో వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్త స్థాయికి చేరుకుంది. అధికార యంత్రాంగం భయంతో వారికి వారే గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధం అయ్యారు. అయినా మహిళల ఆవేశం తగ్గకపోవడంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. గ్రామ సభను పూర్తిగా రద్దు చేయాలని మరల ఇందిరమ్మ ఇల్లులను మరల పరిశీలించాలని లేనియెడల ఒక్క కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామంలో తిరగలేరని గ్రామస్తులు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అంగవైకల్యం ఒంటరి మహిళలకు ఉన్నవారికి ముందు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పి అంగవైకల్యం ఉన్నవారికి కూడా ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇంకా ఈ ప్రభుత్వం ఎవరి కోసం ఉందని నిజమైన అర్హులకు ప్రభుత్వం గుర్తించడంలో విఫలమైందని గ్రామస్తులు మండల ప్రజలు అంటున్నారు. అధికార యంత్రాంగంను గ్రామస్తులు అడుగుతున్న ప్రశ్నలకు ఏమి సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో పోలీస్ పహారాలో వెళ్లిపోవడం జరిగింది. ఎమ్మెల్యే గ్రామ సభకు హాజరై కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ అవ్వగానే గ్రామ సభ ప్రారంభం గాక ముందే వెళ్లిపోవడం అందర్నీ ఆశ్చర్యాన్ని గురి చేసింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు నిజమైన అర్హత కలిగిన వారికె సంక్షేమ ఫలాలు అందించాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని మండల ప్రజలు హెచ్చరించారు. బోడమోటో మాట్లాడుతూ నా చిన్నతనం నుంచి అంగవైకల్యంతో ఉన్నానని ప్రభుత్వం నుండి పెన్షన్ కూడా పొందుతున్నానని నేను నా భార్య కూలి చేస్తూ జీవిస్తున్నామని నాకు ఒక గుంట భూమి కూడా లేదని కానీ ఇందిరమ్మ ఇల్లు ఎంపికలో నా పేరు రాలేదని అంటే నేను ఇందిరమ్మ ఇల్లుకి అర్హున్ని కాదా మూడు ఆఫ్టేర్లు పెద్దపెద్ద మేడలు ఉన్నవారే ఇందిరమ్మ ఇల్లుకు అర్హుల అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు స్పందించి నాకు ఇల్లు వచ్చే విధంగా చూడగలరని ప్రార్థించారు.

# భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పనులు తక్షణమే పూర్తి చేయాలి

**కోధమ సింహం డిమాండ్**






**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పునరుద్ధరిస్తామని కేంద్ర ప్రభుత్వం సహృదయంతో మంజూరు చేయగా అధికారులు మంజూరు అయిన బడ్జెట్ ను సకాలంలో పూర్తి చేయటం లేదని భద్రాచలం రోడ్డు కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ కోధమ సింహం పాండురంగాచార్యులు ఆరోపించారు. ఈ సంవత్సరం మార్చి నెల లోపు పనులు పూర్తి కాకపోతే మల్లి కోత్త బడ్జెట్ కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. ఆదికారుస తప్పిదం వల్ల ప్రజల ముందు కేంద్ర ప్రభుత్వం బదనం అవుతున్నాదన్నారు. కేంద్ర ప్రభుత్వం లక్షల కొద్ది డబ్బు మంజూరు చేసినా కూడా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారన్నారు.ముఖ్యంగా నవంబర్ 2022 లో మొదలైంది ఈ వర్క్ రిపేరింగ్ మొదలుపెట్టారు కానీ ఈరోజు వరకు కూడా ఎక్కడ భద్రాచలం రోడ్డు అధికారులను ఆఫీసులో కలవాలని వస్తే ముందుగా చెప్పిన కూడా వారి ఇంటర్వ్యూ ఎవరు పట్టించుకోరు పనులమీద అజాగ్రత్త రైల్వే ఆదికారి కి రైల్వే శాఖ సెక్రెటరీ,సీఎం కి ఫిర్యాదు ఇచ్చామన్నారు. వృద్దులు, ప్రయాణికులు, యాత్రికులు అందరూ కూడా లోపలికి పోవాలంటే రాల్లు రప్పలు అడ్డు ఉన్నాయన్నారు.లోపల కూర్చోవటానీకి కూడా గదులు లేవున్నారు రోజురోజుకీ కూడా యాత్రికులు వచ్చేవాళ్ళు పోయేవాల్లు తిరుగుతున్నవారు బయట లైటింగ్ సక్రమంగా లేదని ఇదంతా కూడా అధికారుల నిర్లక్ష్యం లోపమని కేంద్ర ప్రభుత్వాన్ని అవమానించడమెనన్నారు . ఈ కార్యక్రమంలో కే రాజయ్య, బిఎస్ఎన్ఎల్ మాజీ అధికారి, కోండి గణేష్, దివ్య ట్రేడ్స్ రమణ, కూర ప్రసాద్, కొత్తగూడెం ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యులు.పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక రెండవ వార్డుకు చెందిన నలుగురు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా శుక్రవారం నాడు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రెండవ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ ఎస్ డి జానీ పాషా, తాసిల్దార్ రవికుమార్, రెండవ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి లు పాల్గొన్నారు.

# అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు రాకుంటే పోరాటం తప్పదు

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్**

**పట్టాలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇండ్లకు అర్హతున్న వారందరికీ రూ 5 లక్షలు ఇవ్వాలి**





**25,26 వార్డులో అధికారులను నిలదీసిన సీపీఎం నేతలు**

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక 25,26 వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కేటాయింపుల అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో 25,26 వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు.

**స్పెషల్ ఆఫీసర్ అలీం వివరణ**

నిజమైన లబ్ధిదారుల పట్ల ఇందిరా మా ఇల్లు రాకపోతే వెంటనే విచారణ చేపడతామని రాని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, పట్టా లేకున్నా కూడా ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలు చెప్పి, సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ ఎస్ రాజు , గూగుల్ చక్రం, విజయ్ మోహన్, హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# కార్మిక సమస్యలను పరిష్కరించాలి

**ఐఎన్ టీయుసి వైస్ ప్రెసిడెంట్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ శు క్రవారం పీవీకే 5 గని మేనేజర్ శ్యాం ప్రసాద్ ను కోరారు. మహిళా ఉద్యోగులకు రెస్ట్ షెల్టర్ లను త్వరగా పూర్తి చేసి వారికీ అందుబాటులోకి తేవాలని అదేవిదంగా మైనింగ్ స్టాఫ్ సమస్యలను మేనేజర్ దృష్టికి తీసుకురావడం జరిగినది. మహిళా ఉద్యోగుల రెస్ట్ షెల్టర్ లను త్వరలో ఏర్పాటు చేస్తామని, మైనింగ్ స్టాఫ్ సమస్యలను కూడా తప్పకుండ పరిస్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబెర్ సకినాల సమ్మయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి. నవీన్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లాల సంబమూర్తి, సేఫ్టీ కమిటీ మెంబెర్స్ కొమ్ము సాంబయ్య,బండి సాయి.రామస్వామి,శంకర్, విజయ్,పృధ్వి. తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం క్లబ్ సెక్యూరిటీగా కోనేరు పూర్ణచందర్రావు ఎన్నిక

**తండ్రికి తగ్గ తనయుడిగా పేరుగాంచిన పూర్ణ**

**స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు నిర్మింప చేసిన కొత్తగూడెం క్లబ్**





**కొత్తగూడెం సూర్య ( మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత పేరుగాంచిన కొత్తగూడెం క్లబ్ సెక్రెటరీగా కోనేరు పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కొత్తగూడెం క్లబ్ పాలకమండలి నిర్వహించిన సమావేశంలో కోనేరును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాజీ మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు ఆప్తుడుగా ఉన్న స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు ప్రముఖ పారిశ్రామికవేత్త నవభారత్ యజమాని సహకారంతో కొత్తగూడెం క్లబ్బును నిర్మింపజేయడం జరిగింది. కొత్తగూడెం ప్రాంతంలో రాజకీయ పార్టీల సమావేశాలతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు వివాహ వేడుకలకు అందుబాటులో ఉండేది. కొత్తగూడెం క్లబ్ కు తొలుత నాగేశ్వరావు అన్ని తానై నిర్వహించడం జరిగింది. కాలక్రమీణ ఈ కొత్తగూడెం క్లబ్ కు అధ్యక్షులుగా కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎవరు ఉన్నప్పటికీ సదరు అధికారి అధ్యక్షులుగా కొనసాగుతూ వచ్చారు. చాలాకాలం ఈ క్లబ్బుకు డాక్టర్ రమేష్ బాబు సెక్రెటరీగా కొనసాగారు. అనివార్య కారణాల కారణంగా డాక్టర్ రమేష్ బాబు క్లబ్ సెక్రటరీ పదవికి రాజీనామా చేయడంతో నూతన సెక్రటరీగా కోనేరు పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోనేరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల రాజకీయ వ్యాపార వర్గాలతోపాటు రాజకీయాలకు అతీతంగా ఉన్న ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్పష్టి కర్త అయిన దైవానికి భయపడుతూ జీవించాలి

### బంధుత్వ విచ్ఛిత్తి కి పాలు పడకండి

### షేఖ్ అబ్దుల్ బాసిత్ జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)-** శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా లక్ష్మీ దేవి పల్లి మండలంలోని "మస్జీద్ ఏ అక్సా" లో ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో మానవ సంబంధాలు రోజు రోజుకు విచ్ఛిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లి పాదాల చెంత స్వర్గం ఉంది. జీవితాంతం తల్లిని భూజాల మీద మోసుకుని తిరిగి సేవ చేసిన ఆమె మనల్ని ప్రసవ వేదనలో అనుభవించిన చిన్న నొప్పి యొక్క ఋణాన్ని కూడా తీర్చుకోలేమని, మన ఆయువు ఆరోగ్య, ఐశ్వర్యాలు తల్లి తండ్రుల దీవేనలోనే ఉన్నాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని ఆయన బోధనలను ఆచరించడమే నిజమైన దైవ భక్తి అని అన్నారు. సాటి మనిషి కష్టాలను దూరం చేయడం లో, సమాజం లోని ప్రతి ఒక్కరితో మంచితనం తో నడుచుకుంటే జీవితం లో ఆనందం కలుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ అన్వర్, గౌస్, ఇమామ్ షరీఫ్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## నవ లిమిటెడ్, పాల్వంచ వారి సహకారంతో సురక్షిత మంచినీటి కేంద్రం ప్రారంభం




**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** నవ లిమిటెడ్, పాల్వంచ వారు సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా మైలారం లో ఏర్పాటు చేసిన 26వ సురక్షిత మంచినీటి కేంద్రాన్ని నేడు డి.మధు ఆర్. డి. ఓ , కొత్తగూడెం ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మైలారం గ్రామస్థులు సురక్షిత మంచినీటి కేంద్రం కొరకు తీర్మానం చేసుకొని నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని సంప్రదించడం జరిగింది. వారు వెంటనే ఈ సురక్షిత మంచినీటి కేంద్రాం నిర్మాణం చేపట్టి, నేడు మైలారం పంచాయతీకి అప్పగించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు.ముఖ్య అతిథి డి. మధు ఆర్. డి ఓ ,గారు కొత్తగూడెం, మాట్లాడుతూ కలుషిత మంచినీటి వలన వచ్చే రోగాలను ఆదిగమించడానికి ఈ సురక్షిత మంచినీటి కెంద్రం ఉపయోగపడుతుందని గ్రామములో ప్రజలు అందరూ ఈ సధవకాశన్ని ఉపయోగిచుకోవాలని కోరారు. అలాగే నవ లిమిటెడ్ చేస్తున్న వివిధ సంఘ సేవా కార్యక్రమాలను కొనియాడారు. జనరల్ మేనేజర్ సి. యస్. ఆర్. ఎం. జి. ఎం. ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వి. ఖాదారేంద్ర బాబు చీఫ్ లైజన్ ఆఫీసర్, ఎన్. సత్యనారాయణ , సి. యస్. ఆర్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

### హెల్మెట్ ధరించు ప్రాణాలు కాపాడుకో






**సుజాత నగర్ సూర్య(మేజర్ న్యూస్)-** జాతీయ రోడ్డు భద్రతా వ ా సో త్ ్స వా ల సందర్భంగా సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బంది తో కలిసి ధన్వంతరి కళాశాల ఫార్మసీ విద్యార్థులతో వినూత్నంగా ధన్వంతరి కళాశాల నుంచి సుజాతనగర్ సెంటర్ వరకు రూట్ మార్చ్ నిర్వహిస్తూ వాహనదారులకు యువకు లకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,త్రిబుల్ రైడింగ్ చేయవద్దని,మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని,వాహనం నడిపేటప్పుడు వాహన%శీ% కు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.సుజాతనగర్ సెంటర్లో స్టూడెంట్స్ తో కలిసి మానవహారం నిర్వహించి ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు.కావున రోడ్డుమీద నడిచేవారు, వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు.

# సెంటర్ ఆటో వర్క్ షాప్‌లో మ్యాన్ పవర్‌లో పునరుద్ధించాలి – సిఐటీయు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** – రామవరం సెంట్రల్ ఆటో వర్క్ షాప్ లో కార్మికుల సంఖ్య పెంచాలని ట్రాన్స్పోర్ట్ జనరల్ మేనేజర్ ఈ,ఎం. సీతారామం మరియు రామ శేషయ్య ఎస్ . ఈ. లను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని వర్క్ షాప్ లలో టెక్నీషియన్స్ మరియు మజ్దూర్ ల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని అందుకు సంబంధించి టెక్నీషియన్స్, మజ్దూర్ కేవలం ఏడుగురు మాత్రమే ఉన్నారని, నలుగురు మోటార్ మెకానిక్ లు, ఒక టర్నర్ , ఒక వెల్డర్ , ఒక పేయింటర్ మాత్రమే ఉన్నారని, ఇక్కడ ఫిట్టర్లు , ఎలక్ట్రిషన్స్, మజ్దూర్ అసలే లేరన్నారు వీరి సంఖ్యను పునరుద్ధించాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని వాహనాలను మెయింటెనెన్స్ రామవరం ఆటో వర్క్ షాప్ లో మెయింటెనెన్స్ జరుగుతుందని మ్యాన్ పవర్ లేక ఆలస్యం అవుతుందని అన్నారు. గత 15 -20 సంవత్సరాలుగా ఇక్కడ చేస్తున్న టెక్నీషియన్స్ మజ్దూర్స్ రిటైర్మెంట్ అవుతున్న క్రమంలో వారి స్థానంలో కొత్తవారిని ఎవర్ని కూడా తీసుకోవడం లేదని దీనివల్ల ఉన్న వారి పైన ఎక్కువ పనిభారం పడుతుందని మెయింటెనెన్స్ ఆలస్యం అవుతుందని అన్నారు. ఎమర్జెన్సీ కి సంబంధించిన సింగరేణి ప్రధాన హాస్పిటల్ అంబులెన్స్ మెయింటెనెన్స్ కూడా రామవరం ఆటో వర్క్ షాప్ లో చేయాలి, సింగరేణి అధికారుల వాహనాలకు సంబంధించిన మెయింటెనెన్స్ కూడా ఇదే ఆటో వర్క్ షాప్ లో చేయాలి, సత్తుపల్లి జేవియర్ ఓసి కిష్టారాం ఓసి వాహనాలకు సంబంధించి కూడా ఈ వర్క్ షాప్ నందే మెయింటెన్సు చేస్తున్నారని కానీ మ్యాన్ పవర్ లేక ఉన్న వారి పైన పనిభారం పడుతూ మెయింటెన్స్ ఆలస్యం అవుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన మ్యాన్ పవర్ పునరుదించాలని సింగరేణి కాలర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు వై వెంకటేశ్వరరావు సూరం ఐలయ్య , చంద్రశేఖర్, వడ్డీ కాసుల , సందీప్ , దారావత్ రవి , బానోతు రవిపాల్గొన్నారు.

# గందరగోళంలో గ్రామసభలు – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేత పి సతీష్



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేత పి సతీష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పథకాలు అమలుకై గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని గ్రామసభ నిర్వహిస్తున్నారు. ఈ గ్రామ సభలో ప్రజల్ని గందరగోళపరుస్తూ ఒక దానికి ఒకటి సంబంధం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయడంలో పూర్తిగా అధికార యంత్రాంగం విఫలమైందని సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ ఈరోజు ఒక ప్రకటనలో అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు ఇంటింటి సర్వే వీటన్నిటిని పక్కనపెట్టి తిరిగి గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పి అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో విఫలం చెందిందని గ్రామసభలో నిజమైన లబ్బిధాలు ఎంపిక చేయడంలో అన్యాయం జరుగుతుందని వారన్నారు. రాజీవ్ జీవన భృతి విషయంలో లబ్ధిదారులకు వ్యవసాయ భూమి లేని వారు వంద రోజులు పని చేసే వారికి పని దినాలని 20 రోజులు చేయాలని డిమాండ్ తీసివేసి నిరుపేదలైన భూమిలేని వారికి జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న అనేకమందికి రేషన్ కార్డులు రాలేదని వాటిని తక్షణమే రాని వారికి నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో . ప్రజలను గందరగోళ్లపరచకుండా గ్రామ సభలో ఎంపికైన వారితోపాటు ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి అర్హులుగా ఉన్నవారిని కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రజలు గందరగోళ పరిస్థితిలో ఉన్నారని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీలు అమలు విషయంలో నిర్లక్ష్య ధోరణి విడనాడి తక్షణమే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల నుండి రాబోవు రోజుల్లో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు

### నిరంతర ప్రక్రియ ఎవరు అధైర్యపడవద్దు

### ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు మానుకోవాలి

### యూత్ కాంగ్రేస్ మండలాధ్యక్షులు శ్రీనాథ్



**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** – తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4 పథకాలు ఈనెల 26 నుండి అమలవతాయని అర్హులందరికీ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవరూ ఆందోలన చెందాల్సిన అవసరం లేదని, యూత్ కాంగ్రేస్ మండలాధ్యక్షులు వాసం శ్రీనాథ్ అన్నారు.శుక్రవారం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందుతాయని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చునని ఇది నిరంతర ప్రక్రియని అన్నారు, కావాలనే ప్రతిపక్షాలు ప్రజల్లో లేనిపోని అపోహలు కల్పిస్తున్నారు అన్నారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ప్రతి పథకాలన్నీ అర్హతను ఆధారంగానే, నిరుపేదలకు వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వంగా మొదటి ప్రాధాన్యత నిరుపేదలైన వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడం ప్రభుత్వ బాధ్యతనని, గ్రామ సభల్లోని చదివే జాబితా చివరిది కాదని, సర్వే ఆధారంగా ప్రతి ఒక్కరికి దశలవారీగా ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరాయంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఆతరహాలో ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, రెవిన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. ఆ క్రమంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా 07 మండలాల్లోని ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి ఏజెన్సీ వెనుకబడిన మండలాలకు అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నారని, గుర్తు చేశారు. ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపడుతున్న 4 పథకాలతో పాటుగా 06 గ్యారెంటీల పథకాలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామసభల్లో ప్రతిపక్షాలు రాద్ధాంతాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అమాయక ప్రజలను తప్పుతోవ పట్టించేందుకు గొడవలను సృష్టించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేదలకు అర్హత ఆధారంగానే తుది జాబితా తయారు చేయడం, ప్రజలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగారం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

### గ్రామస్తులకు నిత్యవసరకులు పంపిణీ చేసిన డిఎస్పి చంద్రబాను

### వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన మండల వైద్యాధికారి డాక్టర్ సంఘమిత్ర





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పెద్ద వెంకటపురం గ్రామపంచాయతీ సింగారం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంఘమిత్ర శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి చంద్రభాను పాల్గొన్నారు. గ్రామస్తులకు వైద్యురాలు సంఘమిత్ర వైద్య పరీక్ష నిర్వహించి బంధువులు పంపిణీ చేయడం జరిగింది. డీఎస్పీ చంద్రబాను గ్రామస్తులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా డిఎస్పి చంద్రభాను వైద్యాధికారి సంఘమిత్రలు మాట్లాడుతూ మండలానికి అత్యంత మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్నారు. గ్రామస్తులు ఎటువంటి ఆరోగ్య సమస్య అలాగే ఏ ఇతర సమస్యలైనా పోలీసు వారిని సంప్రదిస్తే తక్షణమే వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా పోలీస్ అలాగే వైద్యశాఖ అందుబాటులో ఉంటుందని ఏ సమస్య తలెత్తిన వెంటనే సంప్రదిస్తే తక్షణమే వారికి తగు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రతీష్ డాక్టర్ శరత్ చంద్ర ఏ ఎస్ ఐ వెంకట్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి సిబ్బంది ఉపేందర్ శ్రీనివాస్ ఏఎన్ఎం సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫైనల్ అడ్మిషన్స్ గడువు జనవరి 29 వరకు పొడగింపు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యం లో నిర్వహించే ఓపెన్ టెన్త్,ఇంటర్ 2024-25 ఫైనల్ అడ్మిషన్స్ గడువు ఈనెల 29వ తేదీ వరకు పొడిగించబడినట్లు స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ. ఐ కోఆర్డినేటర్ జి.భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. అడ్మిషన్స్ పొందుటకు ఇదే చివరి అవకాశమని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ చివరి వారం నుండి నిర్వహించబడే వార్షిక పరీక్షలకు తమ సెంటర్ నందు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పి సి పి క్లాసులు నిర్వహించ బడుతున్నాయని అడ్మిషన్స్ పొందిన అభ్యర్థులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరినారు. మరిన్ని వివరాలకు 9866806532 నంబర్ ను సంప్రదించాలని తెలియజేసారు.

# పాల్వంచ ముత్తుట్ మిని ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణి





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ ముత్తుట్ మిని ఫైనాన్స్ గోల్డ్ లోన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధి రంగాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తుట్ మినీ ఫైనాన్స్ ఆర్ఎం వేంకటాద్రి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ముత్తుట్ మిని ఫైనాన్స్ గోల్డ్ లోన్ మేనేజర్ ఎన్. రమేష్, కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ సిబ్బంది నజీమ్, పాఠశాల ఉపాధ్యాయులు శశికుమార్, అంగన్వాడీ టీచర్ ఉమ, స్థానికులు వీరన్న, రమేష్, బాలాజీ, రఘురామ్ , విజయ్, వినోద్, భద్రియా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి: గుండాల సిఐ రవీందర్





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** రోడ్డు భద్రతా నియమ నిబంధనలను విధిగా ప్రతి ఒక్కరు పాటించాలని గుండాల సీఐ రవీందర్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం గుండాల సిఐ లోడిగ రవీందర్, యస్ ఐ రాజమౌళి, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ సత్యనారాయణ, గవర్నమెంటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య వారి సిబ్బంది తో కలిసి ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల నుండి గుండాల మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతు గుండాల గ్రామంలో వాహనదారులకు విద్యార్థులకు యువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు.ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్సు ,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యస్. ఐ. రాజమౌళి మాట్లాడుతూ సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, రాంగ్ రూట్ లో డ్రైవ్ చేయరాదని తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతు చిన్న వయస్సు నుండే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల పోలీస్ సిబ్బంది మంగయ్య,పాషా. కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో కొబ్బరి మొక్కలను నాటిన పొదెం వీరయ్య



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య కొబ్బరి మొక్కలు నాటారు. కళాశాలలో హరితహారం లో భాగంగా ఈరోజు 25 కొబ్బరి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ కళాశాల హరితహారం లో భాగంగా ఎన్నో రకాల మొక్కలు నాటడం జరిగిందని, అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరయ్య చేతుల మీదుగా 25 ముక్కలు నాటి దాని సంరక్షణ బాధ్యతలను కూడా కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను హరితహారంలో భాగంగా నాటడం మొక్కలను సంరక్షించడం చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా కళాశాలకు అటానమస్ హోదా కోసం తాను సహకరించానని గుర్తు చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య కూడా కళాశాల ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటి ముక్కలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగ సీతారాములు, టివి రావు, సిహెచ్ రవి కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ జే మాధవి, డాక్టర్ టి అరుణకుమారి, డి రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, డాక్టర్ కొండలరావు, విజయ ప్రసాద్, డాక్టర్ శెట్టి స్వరూపారాణి, పొరెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, పొట్లపువ్వు శ్రీనివాసరావు, డాక్టర్ ఎన్ శ్రీదేవి, లీల, సౌమ్య, శివ, దీపిక, విమల, కావ్య, పర్వీన్, హారిక, రమేష్, ఈ శ్రీను, ధర్మారావు, భాను, ప్రవీణ్, పవన్, కరుణాకర్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గుండాల మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, పెట్రోల్ బంక్ యజమాని మాడే మంగయ్య, వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, తిరుకొల్లూరి వెంకటేశ్వర్లు, ఆళ్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ సిపిఐ జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య, సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, బికేఎంయు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే షాహిద్, గంగాధరి వినయ్, గడ్డం వరుణ్, గడ్డం పవన్, ప్రతాప్, రోహిత్, హరీష్, ప్రణయ్, కిన్ను, చందు, పవన్ కళ్యాణ్, రమేష్, దశరథి, హరీష్ లక్ష్మయ్య, సమ్మయ్య, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేక ఉరి వేసుకున్న వ్యక్తి



**కరకగూడెం సూర్య( మేజర్ న్యూస్)** మండలంలోని బర్లగూడెం ఊరి చివరన చెరువు గట్టు పైన చెట్టుకి ఉరి వేసుకుని చనిపోయిన వ్యక్తి పేరు నీలాద్రి పేటగండి గోత్తి కోయ గ్రామానికి చెందిన కుంజా ఇడుమయ్య(48) అనే వ్యక్తి సుమారు రెండు సంవత్సరముల నుండి మతిస్థిమితం కోల్పోయి గతంలో రెండు సార్లు ఇంటి నుండి వెళ్లిపోగా తన కుటుంబ సభ్యులు అతని వెతికి పట్టుకున్నారు. అదేవిధంగా శుక్రవారం ఉదయాన్నే కుంజ ఇడుమయ్య మతిస్థిమితం కోల్పోయి తన ఇంటి నుండి బయటకు వెళ్లిపోయి బర్లగూడం ఊరి చివరన చెట్టుకి ఉరేసుకొని చనిపోయినాడు. ఈ విషయంపై అతని భార్య కుంజా పొజ్జమ్మ అను ఆమె ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు చనిపోయిన వ్యక్తికి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీ బుద్ధి చెప్పండి

**–అమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పసుమర్తి శ్రీనివాస్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పాలన పని తీరు కు గ్రామ సభ లే సాక్ష్యం అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పసుమర్తి శ్రీనివాస్ అన్నారు.ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఉన్న శ్రీనివాస్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర అంతట్లో గ్రామ సభలో జరుగుతూ ఉండగా గ్రామ సభలో ప్రజలు వ్యతిరేకిత ఉన్నపటికీ పట్టించుకోవటం లేదని అన్నారు.అన్నీ పథకాల కోసం కాంగ్రెస్ నాయకుల కనుసన్నులో, అధికారుల పై వత్తిడి తెచ్చి చేసినట్టు ఉందనీ అన్నారు.దరఖాస్తుదారుల ఉసురు కాంగ్రెస్ పార్టీ కీ తగులుతుంది అని ఆవేదన వ్యక్తపరిచారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీ బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారని, అన్నీ గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ,మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీచేస్తుంది అని నిస్వార్థం గా సేవ చేసే వారికీ పార్టీ నుండీ బి ఫామ్ ఇప్పించి పోటీ లో ఉంచుతామనీ అన్నారు,కాంగ్రెస్ పాలన పై గ్రామ సభ లో వెలివేత్తిన ప్రజగ్రహమే కాంగ్రెస్ పాలన పై రిఫరెండం గా భవిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన పేద,మధ్య తరగతి వారి కీ సపోర్ట్ గా ఆమ్ ఆద్మీ పార్టీ ఉంటుంది అని త్వరలో కాంగ్రెస్ పై పోరాటం కు సిద్ధం గా ఉన్నాము అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పసుమర్తి శ్రీనివాస్ తెలిపారు.

## దరఖాస్తుల ఆన్లైన్ నమోదు వేగంగా పూర్తి చేయాలి

**–ఎంపీడీఓ. యం. యర్రయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ నమోదు ప్రక్రియ ను వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడ ీఓ. యం. యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం ను నిర్వహించారు.గ్రామ సభల లో జాబితాల పై వచ్చిన అభ్యంతరాల పై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. చాలా వరకు గ్రామాలలో జరిగిన గ్రామ సభలలో దరఖాస్తులు జాబితాలో ఉన్న వారు పెట్టుకున్నారని, అదే విధంగా కొంత మంది రెండు పర్యాయాలు పెట్టుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో తహశీల్దార్ జె.మానిక్గావ్,మండల 'పంచాయతీ అధికారి శివ. ఈజీఎస్ ఏపీఓ.సునీత, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 500 మీటర్ల జెండా ర్యాలీ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జనవరి 26న జరుపుకునే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో దేశభక్తి , ఐక్యతా , స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు , ఉపాధ్యాయులు 500 మీటర్ల జెండా ర్యాలీని నిర్వహించారు . జడ్పీ సెంటర్లో ప్రారంభమై చర్చి కాంపౌండ్లో ముగిసిన ఈ ర్యాలీలో 150 మందికి పైగా విద్యార్థులు , ఉపాధ్యాయులు , సిబ్బంది చురుగ్గా పాల్గొని ర్యాలీ పొడవునా దేశభక్తి , ఐక్యత నినాదాలు చేస్తూ ఉత్సాహంగా త్రివర్ణ పతాకాన్ని పట్టుకున్నారు . ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , డీజీఎం రమణా రెడ్డి, ఏజీఎం రాంకీ , ఆర్ ఐ , క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ రేఖ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరసింహారావు లు పాల్గొని మాట్లాడారు . నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ ద్వారా ఈ కార్యక్రమం యువతరాన్ని ఐక్యత , బాధ్యత , దేశభక్తి విలువలతో ప్రేరేపించడానికి ఒక సమిష్టి కృషిని ప్రదర్శించిందని కొనియాడారు . దేశం యొక్క గొప్ప వారసత్వాన్ని జరుపుకోవడంలో , జాతీయ అహంకార భావాన్ని పెంపొందించడంలో , రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గౌరవించాలని , పటిష్టమైన , సమ్మిళిత దేశం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు . ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో విద్యార్థులు , ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరం అన్నారు . ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు డీజీఎం రమణారెడ్డి , ఏజీఎం రాంకి అభినందించారు . ర్యాలీలో పాల్గొన్న యువకుల ఉత్సాహాన్ని వారు ప్రశంసించారు .

## విద్యా హక్కు చట్టం -2009 ని వినియోగించుకోండి

**-మీ జీవిత లక్ష్యాన్ని చేరుకోండి.**

**- హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు: ఆదూరి ఆనందం.**






**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలనందు బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆదూరి మణి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు లో విద్యార్థినీలకు,టీచర్లకు మానవ హక్కులు- చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ మా పనులు మేము చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా పనిచేస్తూ , ఆశా కార్యకర్తలకు డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు, అంగన్వాడీ లకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ఈ సదస్సు లో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ వినియోగదారుల హక్కు చట్టం, పోక్సో చట్టం, పోలీస్ చట్టం, బాల్య వివాహాలు మొదలుగు చట్టాలను వివరించారు.విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్యాడ్ టచ్, గుడ్ టచ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత లు పలు చట్టాలను వివరించారు .ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్. వి. మల్లేశ్వరి, ఉపాధ్యాయురాలు వి.సరళ మరియు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 26న ఖమ్మంలో గాన మాధురి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఎస్.కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో రేపు 26వ తారీకు ఆదివారం సాయంత్రం సాయంత్రం 6 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రంలో గాన మాధురి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు ఎస్.కె అంజాద్ పాషా తెలిపారు. రామదాసు భక్త రామదాసు కళాక్షేత్రంలో మొట్టమొదటిసారి హిందీలో తెలుగు సినీ మధుర గీతాలు ఈ కార్యక్రమ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపమేయర్ ఫాతిమా జోహారా, సుడా డైరెక్టర్ ముక్తర్ పాషా, న్యాయవాది విజ్ఞాన్ స్కూల్ అధినేత జాబ్ శెట్టి పాపారావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ హాజరవుతున్నారని తెలిపారు .ఈ గాన మాధురిలో గాయని గాయకులు ఎస్కె అంజాద్ పాషా, కే జనార్దన్ రావు, ఎండి జాఫర్ ,ఎస్ ప్రకాష్ ,మాలతీ నాయుడు ,కీర్తన ,ఝాన్సీ లు తమ మధురమైన గానంతో ఖమ్మం ప్రజలను అలరిస్తారని తెలిపారు .రవీందర్ వ్యాఖ్యాతగా వ్యవహరించే ఈ కార్యక్రమానికి తిరుమల వారు సౌండ్ సిస్టం అందిస్తున్నారని తెలిపారు.

## ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో బోనకల్ మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు రూ. 3.50 లక్షలకు చెక్కులు అందజేసిన టీఏసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, యాస**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్ల లో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి గారి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శు క్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. బోనకల్ మండలానికి చెందిన పది మందికి మొత్తం రూ. 3.50 లక్షల చెక్కులు మంజూరు కాగా.. టెలికాం అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, యాస వెంకటేశ్వరరావు లు శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశ ారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరిక పల్లి శ్రీనివాస రావు, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, కాంపాటి రమేష్, కన్నేటి సురేష్, తుళ్లూరి లక్ష్మీనరసయ్య, కొణిజర్ల మండల నాయకులు గడల నరేంద్ర నాయుడు, గాలి పాష, ఊటుకూరి రంజిత్ పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**చేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



భద్రాచలానికి చెందిన సరిత అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ.36,000 చెక్కు మంజూరు కాగా.. శుక్రవారం ఖమ్మం లోని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్.. లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరంలా మారిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే చెక్కులు మంజూరు చేస్తూ.. పేదలకు ఆరోగ్య భరోసా అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.